అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి 93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం తెలుగు దినపత్రిక



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com



అక్షరకలం తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955



సంపుటి : 17 సంచిక : 274 | 15-11-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00




## బీహార్‌లో ఎన్డీఏ ప్రభంజనం..

4 లో..

మ్యాజిక్ ఫిగర్ దాటేసిన బీజేపీ కూటమి

ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు తగ్గట్టే ఫలితాలు

### జూబ్లీహిల్స్‌లో ప్రజలు

# విలక్షణమైన తీర్పు

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి

2 లో..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు.



### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్

# జయభేరి

- భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు
- రెండో స్థానంలో నిలిచిన మాగంటి సునీత
- డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి

వివరాలు 2 లో..



హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు.

### నియోజకవర్గం ప్రజల

# వెన్నంటే ఉంటా



**విజయం అందించిన ప్రజలకు కృతజ్ఞతలు..నవీన్‌యాదవ్**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడలో విలేకర్లతో మాట్లాడుతూ.. అధిక బ్జడెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. ఎంతో కష్టపడి జూబ్లీహిల్స్ కార్యకర్తలు తనను గెలిపించుకున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన సమయంలో కక్ష పూరిత రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. కానీ తాను అలాంటి రాజకీయాలు చెయ్యనన్నారు. అందరితో కలుపుకొని వెళ్లి.. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మన ప్రాంత సమస్యలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. తనను, తన కుటుంబం వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ ఓట్లు అడిగారని.. అందుకు జూబ్లీహిల్స్ ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారన్నారు.



## ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక

2

ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత

## జూబ్లీహిల్స్‌ను భ్రష్టుపట్టించిన కెటిఆర్

2 లో..



### బిఆర్ఎస్ బుల్డోజర్ ప్రచారాన్ని

## ప్రజలు నమ్మలేదు

- అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌ను గెలిపించారు
- మంత్రి సీతక్క వ్యాఖ్య

2



జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఎవరేమి చేశారో జూబ్లీహిల్స్ ప్రజలకు తెలుసన్నారు. 10 ఏళ్లు ఏమి చేయలేని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసినా కూడా ప్రజలు విశ్వసించ లేదని అన్నారు.



2

## జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక

అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది

ఓటమితో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ

జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు.

### వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు

# సాధిస్తాం

**జూబ్లీహిల్స్ విజయంపై పిసిసి చీఫ్**

నిజామాబాద్, అక్షరకలం ప్రతినిధి



వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 100 సీట్లు గెలుస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడంతో నిజామాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నేరవేరుస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు కాంగ్రెస్ పాలనకు నిదర్శమని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల విజయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ వరుస విజయాలు సాధిస్తోందన్నారు. వచ్చే 8 ఏండ్లు తెలంగాణలో మేమే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటింగ్ శాతం తక్కువ నమోదు కావడం అవ్వడం బాధాకరమన్నారు. ఓటింగ్ శాతం తగ్గడం మంచి పరిణామం కాదని అన్నారు. యువత ఓటు హక్కును వినిగించుకోలేదన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని.. ప్రజాస్వా మ్యంలో ఓటు అనేది ఎంతో విలువైనదని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం బీజేపీ పని చేసిందన్నారు.

## బీహార్‌లో 60లక్షల ఓట్లు తొలగించారు



ఎన్‌డిఎ విజయానికి ఇదే కారణం

కాంగ్రెస్ ఎంపి మాణిక్యం ఠాగూర్

న్యూఢిల్లీ,

బీహార్ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి గెలుపొందేందుకు ఎస్‌ఐఆర్ ఓ కొత్త ఆయుధమని కాంగ్రెస్ ఎంపి మాణిక్యం ఠాగూర్ వ్యాఖ్యానించారు. బీహార్ ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఎస్‌ఐఆర్ పక్రియ చేపట్టింది. ఈ పక్రియలో ఎన్నికల సంఘం 60 లక్షల మంది ఓటర్లను తొలగించింది. మొత్తం ఓటర్లలో 10 శాతం ఓటర్లను తొలగించారు.

# ప్రజా తీర్పును తాము శిరసావహిస్తాం

రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జూబ్లీహిల్స్‌లో తాము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదని... స్వా తంత్ర్యం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని చెప్పారు. ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని అన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో ఓటమిని విశ్లేషించుకుంటామని అన్నారు. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తామన్నారు. ఎంఐఎం సహ కరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టా యని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని... దీనిపై తాము ఫిర్యాదు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలపై దృష్టిపెట్టాంమని.. జీహెచ్ఎంసీ మేయర్ పదవి గెలుచుకోవడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.



# ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక

## ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత

శ్రీనగర్, అక్షరకలం ప్రతినిధి

దిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడుకు కారణమైన ముష్కరుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా బలగాలు పేల్చి వేశాయి. దేశద్రోహానికి పాల్పడ్డ ఈ దుండగుడి ఇంటిని పేల్చేయడం ద్వారా గట్టి సమాధానం ఇవ్వాలని, గట్టి సందేశం ఇవ్వాలని నిర్ణయించారు. ఢిల్లీ పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రకోట వద్ద పేలుడు చోటుచేసుకున్న కారును నడిపిన ప్రధాన నిందితుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా దళాలు పేల్చివేశాయి. జమ్మూకశ్మీర్ పుల్వామాలోని అతడి ఇంటి వద్ద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ కూల్చివేత పక్రియను చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడుపై కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఉమర్ ఇంటిని ధ్వంసం చేసినట్లు తెలిపాయి. సోమవారం ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. హ్యుందాయ్ ఐ20 కారు కారణంగానే ఈ పేలుడు జరిగిందని అధికారులు గుర్తించారు. పలు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా దీన్ని డాక్టర్ ఉమర్ నబీ నడిపినట్లు కనుగొన్నారు. కారులో దొరికిన ఆనవాళ్లను అతడి కుటుంబసభ్యుల డీఎన్ఏతో పరీక్షించగా.. కారు నడిపింది ఉమరే అని తేల్చారు. ఈ పేలుడులో అతడు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు నిర్ధరించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేదిస్తున్న క్రమంలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకుంది. నిందితుడు ఉమర్‌కు ఈ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్ వెనుక ఎవరున్నారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# బిఆర్ఎస్ బుల్డోజర్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

## అభివృద్ధి కోసమే జనం కాంగ్రెస్‌ను గెలిపించారు

## మంత్రి సీతక్క వ్యాఖ్య

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఎవరేమి చేశారో జూబ్లీహిల్స్ ప్రజలకు తెలుసన్నారు. 10 ఏళ్లు ఏమి చేయలేని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసినా కూడా ప్రజలు విశ్వసించ లేదని అన్నారు. కాంగ్రెస్ అభివృద్ధి పనులే గెలుపునకు కారణమన్నారు. మంత్రివర్గం, కార్యకర్తలు ప్రజలతో ఉన్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పక్కా లోకల్ బీసీ బిడ్డ అని.. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌ను రగిలించినా కూడా ప్రజలు విశ్వసించలేదని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి, పిల్లలను ముందు పెట్టినా కూడా ప్రజలు విశ్వసించలేదన్నారు. గతంలో పీజేఆర్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. కేటీఆర్ బుల్డోజింగ్ అని ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదన్నారు. తాము ఎవరిని బుల్డోజ్ చేయలేదని స్పష్టం చేశారు. నగరం మునిగిపోకుండా ఉండేందుకు ప్రజల ప్రయోజనాల దృష్టిలో హైడ్రాను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవీన్ యాదవ్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. డ్రగ్స్ క్లబ్స్ పబ్స్‌ను కేటీఆర్ తెచ్చారని ఆరోపించారు. వాటికి ముగింపు పలకాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని అన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపించాయని అన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తమ గెలుపు మంత్రాలుగా పనిచేశాయన్నారు. సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు ఈ విజయం ఫలితమన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మంత్రి సీతక్క వ్యాఖ్యలు చేశారు.

# జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక

## అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది

## ఓటమితో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది. ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయం సాధించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలో సైతం కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని వెల్లడించిన విషయం విదితమే. దీంతో ఓటమి చెందిన సునీత అధికార కాంగ్రెస్ తీరును తప్పుపట్టారు.

# జూబ్లీహిల్స్‌ను భ్రష్టు పట్టించిన కెటిఆర్

## కెటిఆర్ నాయకత్వంలో హరీష్ పనిచేస్తారో లేదో

## కాంగ్రెస్ విజయంపై మంత్రి వివేక్ వ్యాఖ్యలు

హైదరాబాద్,

ఐటీ మంత్రిగా కేటీఆర్ పదేళ్లు జూబ్లీహిల్స్‌ను భ్రష్టు పట్టించిండని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. కేటీఆర్ నాయకత్వంలో పనిచేయాలో లేదో హరీశ్ ఆలోచించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం పొందడంతో మంత్రి వివేక్ మాట్లాడారు. పదేళ్లలో జూబ్లీహిల్స్‌ను బీఆర్ఎస్ పట్టించుకోలేదని.. మున్సిపల్ మంత్రిగా పదేళ్లు కేటీఆర్ ఏం చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలకు మేం చేసి సంక్షేమం, అభివృద్ధిని ప్రచారం చేయడంతో పాటు బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రధానంగా వివరించామని తెలిపారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు సెంటిమెంట్‌కు కాకుండా అభివృద్ధికి పట్టం కట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో జీహెచ్ఎంసీలో కాంగ్రెస్ స్ట్రాంగ్‌గా అవుతుందన్నారు. బీజేపీ అయితే కనీసం పోటీలో కూడా లేదు. జూబ్లీహిల్స్‌లో కమలం పార్టీ కనుమరుగైపోయింది. ఆ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కే అవకాశం లేదు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో సహా ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం కనబర్చడం కాంగ్రెస్ పనతీరుకు నిదర్శనమని వివేక్ అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

## భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

## రెండో స్థానంలో నిలిచిన మాగంటి సునీత

## డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్



చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం ) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

## గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు

## ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది

## హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు

## విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి

## రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి

## సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా

## కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి

## గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం

## మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్ఎస్ గెలవ బోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. దీని ద్వారా గత రెండేళ్ల తమ పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపుతో తమ బాధ్యత పెంచిందన్నారు. ప్రజల మన పనితీరును గమనించి తీర్పు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ల్గ÷ద్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు. కానీ వాటిపైనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ విష ప్రచారం ఆపాలంటూ బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి బీఆర్ఎస్ అడ్డుతగులుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు రెండేళ్ల పాలనకు ప్రతిఫలమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా అర్థం చేసుకుని సహకరించా లంటూ బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవరి పాత్ర ఏంటో, ఎవరి బాధ్యత ఏమిటో ప్రజలు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనుచిత భాషతో అబద్దాలను బీఆర్ఎస్ ప్రచారం చేసిందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌లను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్ తీసుకు వచ్చామని వివరించారు. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చామన్నారు. అయితే నగరాభివృద్ధికి బీఆర్ఎస్ సహకరించకపోగా అడ్డుపడుతోందన్నారు. తాము ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సచివాలయానికి రండింటూ ఆహ్వానించారు. కేంద్రంలో పెండింగ్ ఉన్న రాష్ట్ర అంశాలపై చర్చిద్దామంటూ కిషన్ రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ వివరాలపై ఉన్నతాధికారులతో సమీక్షించి.. నివేదిక సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆదేశించారు. మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం, తదితరులు పాల్గొన్నారు.



# బీహార్‌లో అడ్రస్ లేని ప్రశాంత్ కిషోర్

## వ్యూహకర్తకే షాకిచ్చిన సొంత రాష్ట్రం

## ఖాతా కూడా తెరవడం కష్టమే

పాట్నా,



పీకే అంటే ప్రశాంత్ కిషోర్.. పేరు తెలియని వారు దేశంలో ఉండరేమో. ఎక్కడ ఎన్నికలు వచ్చినా పలు పార్టీలు ప్రశాంత్ కిషోర్ తో టచ్‌లోకి వెళ్లిపోతాయి. ఎన్నో పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించి వారి గెలుపులో కీలక పాత్ర పోషించారు ప్రశాంత్ కిషోర్. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే, తాజాగా సొంతింట్లోనే ఆయన ఎన్నికల వ్యూహం పనిచేయకపోవడం గమనార్హం. ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికిన ప్రశాంత్ కిషోర్ ఇటీవలే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. జన్ సురాజ్ పార్టీ ని స్థాపించారు. తొలిసారి స్వరాష్ట్రం బీహార్ ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం అన్ని స్థానాల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పోటీలో నిలబెట్టారు. అయితే, అక్కడ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు సరికదా సింగిల్ డిజిట్ కూడా అనుమానంగానే ఉంది. బీహార్‌లో పీకే ఎన్నికల వ్యూహం ఫెయిల్ అయ్యింది. జన్‌సురాజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం. శుక్రవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే పోస్టల్ కౌంటింగ్‌లో రెండు స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇప్పుడు అది కూడా లేదు. ప్రస్తుతం 'జీరో' స్థానంలో జన్ సురాజ్ పార్టీ కొనసాగుతోంది. బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని ప్రచార సమయంలో పీకే ఊదరగొట్టారు. ఈ ఎన్నికల్లో 243 స్థానాలకుగాను 150 స్థానాలు గెలువాలన్నది తమ టా÷-గ్గ్ల÷ట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించినట్లు చెప్పారు. అయితే, చివరికి ఒక్కస్థానాన్ని కూడా కైవం చేసుకోలేదు. ఇక ఈ ఎన్నికల్లో పీకే ఎక్కడ పోటీ కూడా చేయలేదు. పార్టీ ప్రయోజనాల కోసమే తానీ నిర్ణయం తీసుకున్నట్టు పీటీఐ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. మరోవైపు ఎగ్జిట్‌పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం లేదని తేల్చిన విషయం తెలిసిందే. కాగా, మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 6వ తేదీన తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించారు.

# బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ ఖేల్ ఖతం

## వరుస పరాజయాలు మూకట్టుకున్న పార్టీ

## బీహార్‌లో ఓట్ చోరీ పేరుతో నానాయాగీ చేసిన రాహుల్

## ఫలితాల వెల్లడితో రాహుల్ ..ఎకడ అంటూ నెటిజన్ల ప్రశ్న

న్యూఢిల్లీ,



బీహార్ ఫలితాలు చూశాక...దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కంచికే అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇటీవలే జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ వరుస పరాజయాలు మూటగట్టుకున్న విషయం తెలిసిందే. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు మరో రాష్ట్రం బీహార్‌లోనూ హస్తం పార్టీకి అదే పరిస్థితి ఎదురైంది. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. భారీగా ఓట్ల చోరీ జరిగిందంటూ రాహుల్ ఆరోపిస్తూ వచ్చిన రాహుల్ బిజెపిని దోషిగా నిలబెట్టాలని చూశారు. బిజెపి దొంగోట్లతో గెలిచిందని ఆరోపించారు. నిజంగానే ఇది ఓ రకంగా ఓటర్లను అవామనించిట్లుగానే భావించాలి. ఇది కూడా బీహార్‌లో బలంగా పనిచేసిందని చెప్పుకోవచ్చు. ఇందులో భాగంగానే బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ఎస్‌ఐఆర్ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో ఆర్జేడీతో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు. కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన ప్రతిపక్ష మహాగట్‌బంధన్ కూటమికి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. అక్కడ ఎన్డీయే కూటమి అంచనాలకు మించి దూసుకెళ్లింది. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 122 స్థానాలను దాటి 190 స్థానాల్లో ముందంజలో ఉంది. ప్రతిపక్ష మహాగట్‌బంధన్ కేవలం 48 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో రాహుల్‌ను లక్ష్యంగా చేసుకొని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్‌కు ఎక్కుపెట్టారు. 'రాహుల్ గాంధీ ఎక్కడ..?' అంటూ ప్రశ్నిస్తున్నారు. 'ఓట్ చోరీ అంటూ తిరిగిన రాహుల్.. ఇప్పుడు ఎక్కడా కనిపించట్లేదు' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 'రాహుల్ ఎక్కడికి వెళ్లారు.. తేజస్వీని పూర్తిగా ముంచేసి సెలవుపై వెళ్లినట్లున్నారు. బీహార్ సీఎం మళ్లీ నితీశే' అంటూ రాహుల్‌ని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టులు వైరల్ అవుతున్నాయి. తాజా ఫలితాల ప్రకారం బీహార్‌లో ప్రతిపక్ష మహాగట్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదామని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శిస్తోంది. ఈ ఎన్నికల్లో విజయం తమదే అంటూ చెప్పుకుంటున్న ప్రతిపక్ష మహాగట్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేకపోవడం గమనార్హం. 47 స్థానాల్లో మాత్రమే ముందంజలో కొనసాగుతోంది. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ప్రతిపక్ష మహాగట్‌బంధన్ కూటమి నుంచి సీఎం అభ్యర్థిగా ఉన్న తేజస్వీ యాదవ్ కూడా తాజా ఫలితాల్లో వెనుకంజలో ఉండటం ఆ పార్టీకి గట్టి షాకే అని చెప్పాలి. ఈ ఎన్నికల్లో తేజస్వీ నేతృత్వంలోని ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ 61 స్థానాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది.

# బీహార్ ఫలితాలు మోడీ పనితీరుకు నిదర్శనం

## కూటమి నేతల సమిష్టి విజయం సాధించాయి

## బిజెపి మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు

న్యూఢిల్లీ,



:బిహార్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో బీజేపీ, జేడీయూ కలిసి 202 స్థానాల్లో పోటీ చేసిందని వివరించారు. బిహార్ ఎన్నికల ఫలితాల్లో భారీ విజయం దక్కడం కూటమి నేతల పనితీరుకు నిదర్శనమని ఉద్ఘాటించారు. బిహార్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఉందని నొక్కిచెప్పారు. శుక్రవార ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు నిదర్శనంగా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏకు ప్రజలు ఓటేశారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ కేవలం నినాదం కాదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలనే విధంగా బిహార్ ప్రజలు ఓటేశారని చెప్పుకొచ్చారు. బిహార్ ఎన్నికలు కులాల సమీకరణ కాదని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా కులాల సమీకరణ ఉందని వివరించారు. బిహార్ ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు పనిచేస్తాయని, ఈ విజయం అభివృద్ధికి దక్కిన పట్టమని ఉద్ఘాటించారు. ఇది అద్భుతమైన విజయమని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం నితీష్ కుమార్ చేసిన ప్రచారం, అభివృద్ధికి ప్రజలు ఓటు వేశారని చెప్పుకొచ్చారు జీవీఎల్ నరసింహారావు. 2000 సంవత్సరంలో ఆర్జేడీకి మెజార్టీ సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ ఎన్నికల్లో పురుషులు ఆర్జేడీకి అధికంగా ఓట్లు వేశారని.. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో మహిళలు బీజేపీకి అధికంగా ఓటు వేశారని తెలిపారు. మహిళా శక్తి అనేది అభివృద్ధికి, మంచి పాలనకు ఓటు వేశారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీ పేరుతో రాహుల్ గాంధీ చేసిన డ్రామా ప్రజల చెవుల్లో పడలేదని విమర్శించారు. ఓట్ల చోరీని ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఒక స్థానిక ఎన్నిక అని చెప్పుకొచ్చారు. అధికారంలో ఏ పార్టీ ఉంటుందో ఆ పార్టీకి పరిస్థితులు అనుకూలిస్తాయనేది ఒక ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలిచిన రాబోయే ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారం దిశగా అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిహార్‌లో కాంగ్రెస్ కిందికి దిగజారిపోయిందని జీవీఎల్ నరసింహారావు విమర్శలు చేశారు.

# భారీగా పెరుగుతూ..స్వల్పంగా తగ్గిన బంగారం

హైదరాబాద్,

:దీపావళి అనంతరం బంగారం, వెండి ధరలకు రెక్కొలొచ్చాయి. వరుసగా పెరుగుతూ లక్షా 35 వేలకు చేరువైంది. ఆపై వరుసగా గోల్డ్ రేట్స్ వరసగా తగ్గాయి. ఇటీవలి రోజుల్లో హెచ్చుతగ్గులు జరుగుతున్నాయి. నిన్న భారీగా పెరిగిన పుత్తడి ధరలు.. ఈరోజు కాస్త ఊరటనిచ్చాయి. బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 1 గ్రాము బంగారం ధర రూ.80 తగ్గి.. రూ.12,785 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల 1 గ్రాము ధర రూ.70 తగ్గి.. 11,720గా కొనసాగుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,27,850గా.. 22 క్యారెట్ల ధర రూ.1,17,200గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే 24 క్యారెట్లపై రూ.800.. 22 క్యారెట్లపై రూ.700 తగ్గింది. హైదరాబాద్ మార్కెట్‌లో స్వచ్ఛమైన 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల ధర రూ.1,27,850 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యార్లట్ల 10 గ్రాముల ధర రూ.1,17,200గా పలుకుతోంది. విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి. మరోవైపు వెండి ధరలు మాత్రం వరుసగా ఐదవ రోజు పెరిగాయి. కిలో వెండిపై నిన్న ఏకంగా 11 వేలు పెరగగా.. నేడు స్వల్పంగా రూ.100 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో ఈరోజు కిలో వెండి ధర రూ.1,73,100గా ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్, విశాఖ, విజయవాడలో రూ.1,83,000గా కొనసాగుతోంది.

# ఫలించిన సిఎం రేవంత్ వ్యూహం

## జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌లో ఉత్సాహం

## వరుసగా రెండుసీట్లు గెలుచుకున్న ఘనత

## కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌తో నగరంలో ఖాతా

హైదరాబాద్,



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహం ఫలించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దిశగా వేసిన ప్రణాళికలు ఫలించాయి. అయితే ఈ ఎన్నికలకు సంబంధించి చివరి వారం వరకు కాంగ్రెస్ నేతల్లో నమ్మకం కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి రేవంత్ చివరి వరకు సూచనలు చేస్తూ ఏం చేయాలో దిశానిర్దేశం చేయడంతో పాటు.. స్వయంగా ప్రచారం చేయడం హస్తం నేతల్లో జోష్‌ను నింపింది. పోల్ మేనేజ్‌మెంట్‌పై బూత్ ఏజెంట్లకు, బూత్ ఇంచార్జిలకు సీఎం సందేశం ఇచ్చారు. అధికారం చేపట్టిన తరవాత సిఎం రేవంత్‌కు ఇది రెండో విజయమని చెప్పాలి. తొలుత కంటోన్మెంట్ దక్కించుకున్న కాంగ్రెస్ ఇప్పుడు జూబ్లీహిల్స్ కైవసం చేసుకుంది. దీంతో జంటనగరాల్లో కాంగ్రెస్ ఖాతాలో రెండు సీట్లు పడ్డాయి. ప్రధానంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించి పోల్‌మేనేజ్‌మెంట్‌లో టాప్ లేపారు. మొత్తానికి తనపై ఇన్ని రోజులుగా వస్తున్న విమర్శలకు రేవంత్ గెలుపుతో సమాధానం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపుతో ముఖ్యమంత్రి మరింత సమర్థ నేతగా నిలవనున్నారు. ఇకపై సీఎం రేవంత్ గేరు మార్చి స్పీడ్ పెంచనున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో మొదట పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కనపబరచగా.. ఆ తరువాత ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మెజార్టీతో దూసుకెళ్లారు. రౌండ్ రౌండ్‌కు కాంగ్రెస్ లీడ్ పెరుగుతూ వస్తోంది. మొదటి రౌండ్ – 47, రౌండవ రౌండ్‌లో 2995, మూడవ రౌండ్‌లో 2843, నాల్గవ రౌండ్‌లో 3547 ఓట్లు ఇలా ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు. చివరకు ఏడో రౌండ్ ముగిసిన తర్వాత 19 వేలకు ఓట్లకు పైగా స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దాదాపు ఖాయమవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేలుస్తూ, డ్యాన్స్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ క్లబ్ నుంచి ఉప ఎన్నికల ఫలితాలను మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్‌లు, ఇతర ముఖ్య నేతలు సమీక్షించారు. ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ వస్తుండడంతో మంత్రులు , ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేసారు. అయితే.. ఈ ఎన్నికకు సంబంధించి మంత్రులకు పలు డివిజన్ బాధ్యతలను సిఎం రేవంత్ అప్పగించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రహమత్ నగర్‌లో పూర్తి మెజార్టీ తెచ్చిపెట్టారు. రహమత్ నగర్ లో పొంగులేటి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకుని గ్రౌండ్ ఖాళీ చేశారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరిలకు వెంగల్‌రావు నగగర్ బాధ్యతలు అప్పగించారు. ఇందులోనూ కాంగ్రెస్‌కి అత్యధిక ఓట్లు సాధించాయి. కమ్మ సామాజిక వర్గం ఏకతాటి మీదకు తేవడంలో తుమ్మల కీలక పాత్ర పోషించారు. షేక్‌పేటలో మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి అంతంత పెర్ఫార్మెన్స్ చూపించారు. మంత్రి దామోదర రాజనర్సింహా ఎర్రగడ్డలో మెజార్టీ చూపారు. యూసఫ్‌గూడలో మంత్రి ఉత్తమ్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ లీడ్ చేశారు. ఎర్రగడ్డలో మైనార్టీల మత పెద్దలులతో మీటింగులు.. అపార్ట్ మెంట్ వాసుల మీటింగులు కొనసాగాయి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఓటు బ్యాంక్ రాజకీయాలతో ప్రమాదం !

భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డకుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్వత్- ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్




భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసు కునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఢిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు. ఇలాంటి కుట్రదారులను ముందుగా రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి.

# ఎస్సీఈయు (సిఐటియు) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14:**

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) 17వ రాష్ట్ర మహాసభలు నవంబర్ 30న మందమర్రి పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు లు కోరారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో శుక్రవారం రాష్ట్ర యూనియన్ మహాసభల సన్నాహాక సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మందమర్రి ఏరియాలో యువ కార్మికులు ఎక్కువగా యూనియన్ లో చేరుతున్నారని, వారిని మరింత ఉత్తేజిత చేయడం కొరకు యూనియన్ రాష్ట్ర మహాసభలను మందమర్రి లో నవంబర్ 30న నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలను కార్మికులందరూ పెద్ద ఎత్తున ఆదరించాలని పిలుపునిచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణిలో సొంతింటి కల తో పాటు ఇతర అనేక సమస్యల పైన కార్మికులందరికీ అవగాహన కల్పిస్తూ, పోరాటాలు చేస్తున్నామని, అన్ని యూనియన్లను ఐక్యం చేసి, పలు ఐక్య పోరాటాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐక్య పోరాటాలకు కేంద్ర బిందువుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కు సింగరేణిలో ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, కార్మిక సమస్యల పరిష్కారానికి చివరి వరకు సిఐటియు ముఖ్యపాత్ర పోషిస్తున్నదన్నారు. గతంలో వేజ్ బోర్డు ఒప్పందంలోని తప్పులను ఎత్తిచూపి, మూడు రోజుల సమ్మె చేయించి, మూడు ఇంక్రిమెంట్లను ఇప్పించిన ఘనత సిఐటియు కు ఉన్నదని గుర్తు చేశారు. ఈ మహాసభలలో సింగరేణి పరిరక్షణకు అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందని, సింగరేణి పరిరక్షణ, కార్మిక సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కొరకు భవిష్యత్తులో అన్ని కార్మిక సంఘాలను సైతం కలుపుకొని, మరిన్ని పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. గుర్తింపు ఎన్నికల్లో ఓడిపోయిన యువ కార్మికులు పెద్ద ఎత్తున యూనియన్ చేస్తున్న పలు అవగాహన కార్యక్రమాలను, శిక్షణ తరగతులను వినియోగించుకుంటూ, చైతన్యవంతులుగా తయారవుతున్నారని, ప్రతి సమస్యపై అవగాహన పెంచుకునేలా చేస్తున్న కార్యక్రమాలను చూసి, పెద్ద ఎత్తున యువత చేరుతూ, యూనియన్ ను బలోపేతం చేస్తున్నారని, ఈ మహాసభలతో మరింత ఉత్తేజితం కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, రామగిరి రామస్వామి, ఆర్జీ 1 బ్రాంచ్ అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి, ఏరియా కార్యదర్శి మండే శ్రీనివాస్, మందమర్రి ఏరియా ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో- అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..., జన జాగృతి అధ్యక్షురాలు కవిత

**కొల్చారం నంబర్ 14( అక్షర కలం):-**

మహాకవికాళిదాసు రచనలను తన విశ్లేషణల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన మహాకవి మల్లినాథ సూరి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. జన జాగృతి%-%జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆమె శు క్రవారం మెదక్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఏకైక మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు అయిన కొల్చారం మండలంలోని ఘణపురం ఆనకట్టను



సందర్శించారు. కొల్చారంలో జన్మించిన మహాకవి మల్లినాథ సూరి పేరిట సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని సంస్కృత పండితుల డిమాండ్ మేరకు గత ప్రభుత్వం ఆమోదం తెలిపినా, ఆ ప్రాజెక్టు అమలు కాలేదని కవిత తెలిపారు. కాళిదాసు రచించిన పంచకావ్యాలకు వ్యాఖ్యానాలు రాసి 'వ్యాఖ్యాన చక్రవర్తి' బిరుదు పొందిన మలినాథ సూరి వల్లే ఆయనరచనలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిచెందాయని ఆమె గుర్తుచేశారు. సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటుకు తాను పూర్తిగా సహకరిస్తానని ఎమ్మెల్సీ తెలిపారు.ఘణపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులు వెంటనే ప్రారంభించాలి: కవిత1905లో నిజాం నిర్మించిన ఘణపురం ఆనకట్ట ద్వారా నర్సాపూర్, మెదక్, కొల్చారం, పాపన్నపేట మండలాలకు మొత్తం 22,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని కవిత తెలిపారు. ఇసుక మేటలు, మట్టి పేరుకుపోవడంతో ఆనకట్ట నీటి నిల్వ సామర్థ్యం సగానికి పైగా తగ్గిపోగా, ఎత్తు పెంచేందుకు గత ప్రభుత్వం రూ.48 కోట్లు విడుదల చేసిందన్నారు. భూములు కోల్పోయే రైతులకు కొంతమందికి నష్టపరిహారం అందజేశారని, ఇంకా మిగిలిన రైతులకు కూడా తక్షణమే పరిహారం అందించి ఎత్తు పెంపు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్



ప్రయోజనాలు మెదక్ జిల్లాకు అందలేదని, కనీసం ఘణపురం ఎత్తు పెంపుతో అయినాఆయకట్టు విస్తీర్ణం పెరుగుతుందని, సాగునీటి వసతులు మెరుగుపడతాయని ఆమె సూచించారు. అలాగే ఎత్తు పెంపు వల్ల ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయంపై నీరు ముంచే ప్రమాదం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.ఏడుపాయల దర్శించిన కవిత-ఏడుపాయలవనదుర్గామాత దర్శనం...ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు, ఈవో ఆమెకు పూర్ణకుంభ స్వాగతంతో ఆహ్వానం పలికి, అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఏడుపాయల అభివృద్ధికి కృషి చేసిందని, మంజీరా నదిపై మూడు వంతెనలు నిర్మించి భక్తుల రాకపోకలకు సౌకర్యం కల్పించటం ముఖ్యమని కవిత పేర్కొన్నారు. ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**పాఠశాల ప్రిన్సిపల్ రమేష్**

**శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14:**

నేటి బాలలే రేపటి పౌరులని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం, జహార్ లాల్





నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ, భారతదేశానికి మొట్టమొదటి ప్రధాన మంత్రిగా నెహ్రూ ఎన్నో సేవలు అందించడం జరిగిందని, స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ, క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించారని, బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలలో పాల్గొని అనేకసార్లు జైలుకు కూడా వెళ్లారని తెలిపారు. భారత ప్రధాన మంత్రిగా మూడుసార్లు ఎంపికై భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి పంచశీల సూత్రాలను కలిగిన ఉద్యమాన్ని ప్రవేశపెట్టి భారత దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. నెహ్రు అంటే చిన్నారులకు ఎంతో ఇష్టమని ఆయనను ప్రేమతో చాచా నెహ్రూ అని పిలిచేవారని, ఆయన పుట్టిన రోజును దేశమంతా చిల్డ్రన్స్ డే గా జరుపుకుంటారని తెలిపారు. గొప్ప గొప్ప నాయకుల జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకొని ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణలను వివిధ రంగాలలో తీసుకువచ్చే విధంగా ఆలోచించాలని అన్నారు. భావిభారత పౌరులుగా, ఉత్తములుగా ఉండాలని, నెహ్రూ అవలంబించిన విధానాల వల్లే మన దేశం బాగా అభివృద్ధి చెందిందని, ప్రతి ఒక్క విద్యార్థి నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు చేర్చి, దేశ ఉత్తమ పౌరులుగా ఎదగాలని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవికుమార్, ప్రైమరీ ఇన్చార్జి సునీత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ తిరుమల, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవిందరెడ్డి అభినందించారు.

# బీహార్‌లో ఎన్డీఏ ప్రభంజనం..

**మ్యాజిక్ ఫిగర్ దాటేసిన బీజేపీ కూటమి**

**ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు తగ్గట్టే ఫలితాలు**

**హైదరాబాద్,**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టిస్తోంది. ఉదయం ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి స్పష్టమైన ఆధిక్యంతో దూసుకుపోతోంది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సారథ్యంలోని మహాఘ టబంధన్‌పై భారీ ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ ప్రభుత్వ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది.తాజా సమాచారం ప్రకారం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 122 మ్యాజిక్ ఫిగర్‌ను ఎన్డీఏ కూటమి ఇప్పటికే దాటేసింది. ప్రస్తుతం ఎన్డీఏ 162 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా, మహాఘటబంధన్ కేవలం 77 స్థానాలకే పరిమితమైంది. తొలిసారి ఎన్నికల బరిలో దిగిన ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ రెండు స్థానాల్లో ఆధిక్యంలో ఉండి అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ ఫలితాల సరళి దాదాపుగా అన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఉంది. ఎన్డీటీవీ వెల్లడించిన 'పోల్ ఆఫ్ ఎగ్జిట్ పోల్స్' ప్రకారం.. ఎన్డీఏ కూటమి 146 స్థానాలు గెలుచుకుంటుందని, మహాఘ టబంధన్ 92 స్థానాలకే పరిమితమవుతుందని అంచనా వేశారు. ప్రస్తుత ఫలితాలు ఆ అంచనాలను నిజం చేస్తున్నాయి. నితీశ్ కుమార్ జేడీయూ, బీజేపీతో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్ (లోక్ జనశక్తి పార్టీ-రామ్ విలాస్), జితన్ రామ్ మాంఝీ (హిందుస్తానీ అవామ్ మోర్చా), ఉపేంద్ర కుష్వాహా (రాష్ట్రీయ లోక్ మోర్చా) పార్టీలు ఎన్డీఏలో భాగస్వాములుగా ఉన్నాయి. ఓటింగ్ సరళిని విశ్లేషిస్తే, మహిళా ఓటర్లు నితీశ్ కుమార్ వైపే మొగ్గు చూపినట్లు, యాదవ, ముస్లిం ఓటర్లు మహాఘటబంధన్‌కు మద్దతుగా నిలిచినట్లు యాక్సిస్ మై ఇండియా సర్వే వెల్లడించింది. బీహార్‌లో ఈ నెల 6, 11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. హోరాహోరీగా సాగిన ప్రచారపర్వం తర్వాత వెలువడుతున్న ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును నిర్దేశించనున్నాయి.

# దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్

**పెట్టుబడిదారుల లక్ష్యంగా ఎదుగుతోన్న రాష్ట్రం**

**పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు అమలు**

**2047లోగా నంబర్ వన్ ఎనానమీ దిశగా భారత్**

**17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు**

**వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్లాన్**

**స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ**

**విశాఖ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ప్రసంగం**

**విశాఖపట్టణం,**

దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోందని అన్నారు. ఏపీలో పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారికి భూమి కొరత లేదని... వారికి వేగంగా భూములు కేటాయిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పెట్టుబడులకు అనుకూలమైన 25 పాలసీలు రాష్ట్రంలో అమల్లో ఉన్నాయని వివరించారు. శుక్రవారం విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడులకు అవసరమైన సంస్కరణలు కూడా తెచ్చామని స్పష్టం చేశారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఏపీలో ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సావరిన్ గ్యారంటీని కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎనానమీ అవుతుంది. దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారన్నారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది.




ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కేవలం 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని ఉద్ఘాటించారు. ఏపీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కూడా దక్కుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని నొక్కిచెప్పారు. వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం తమకుందని పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని నిర్మించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడులు, వాణిజ్య, వ్యాపారం, ఒప్పందాల కోసం మాత్రమే కాదని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్ మేథోపరమైన చర్చలు, ఆవిష్కరణల గురించి కూడా అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'దేశంలోనే సుందరమైన నగరం విశాఖపట్నం. ఈ నగరాన్ని సురక్షిత నగరంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్.. డైనమిక్, సృజనాత్మకత కలిగిన నాయకుడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# టీమిండియా టీ20 ప్రపంచ కప్‌కు సిద్ధం

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీ20 ప్రపంచ కప్‌నకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న ఈ పొట్టి ప్రపంచ కప్‌నకు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన టీం ఇండియా మరోసారి తన టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భావిస్తోంది. దీని కోసం, రాబోయే 10 మ్యాచ్‌లకు పూర్తిగా సిద్ధమవుతోంది. అంటే, టీ20 ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టు స్వదేశంలో 10 టీ20 మ్యాచ్‌లు ఆడుతుంది. ఆ తర్వాత నేరుగా షార్ట్ వరల్డ్ కప్‌లో పాల్గొంటుంది. షార్ట్ వరల్డ్ కప్‌లో మొత్తం 20 జట్లు పోటీ పడనున్నాయి. ఇందులో భారత జట్టు లీగ్ దశలో 3 మ్యాచ్‌లు ఆడటం ఖాయం. అలాగే, భారత జట్టు తదుపరి దశకు చేరుకుంటే, మరో నాలుగు మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. రాబోయే టీ20 ప్రపంచ కప్ గ్రూప్ ఫార్మాట్‌లో జరగనున్నందున, మొదటి దశలో గ్రూప్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఆ తర్వాత, సూపర్-10 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లన్నింటికీ



ముందు, టీమిండియా దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌తో తలపడుతుంది. అంటే, డిసెంబర్‌లో భారత జట్టు దక్షిణాఫ్రికాతో 5 టీ20 మ్యాచ్‌లు ఆడుతుంది. ఆ తర్వాత, జనవరిలో న్యూజిలాండ్ జట్టుతో భారత్ 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్‌ల ద్వారా టీమిండియా టీ20 ప్రపంచ కప్‌కు సిద్ధమవుతుంది. ఈ సన్నాహాలతో భారత జట్టు పొట్టి ప్రపంచ కప్‌నకు సిద్ధం కావాలని యోచిస్తున్నట్లు టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపారు. దీని ప్రకారం, టీ20 ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టు ఆడనున్న టీ20 మ్యాచ్‌ల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

# చెన్నై ఫ్రాంచైజీ ఫైనల్ లిస్ట్ సిద్ధం

ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆశించిన ఫలితాలు రాబట్టలేక పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ , ఐపీఎల్ 2026 మినీ-వేలం కోసం తమ జట్టులో కీలక మార్పులు చేయాలని చూస్తోంది. తమ బృందాన్ని పటిష్టం చేసుకోవడానికి, పర్స్‌ను పెంచుకోవడానికి సీఎస్కే కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ఫైనల్ లిస్ట్‌ను ఫ్రాంచైజీ సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ లిస్ట్‌ను నవంబర్ 15న ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌కు సమర్పించిన తర్వాత అధికారికంగా ప్రకటించనున్నారు. కాగా, ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు చెన్నై సూపర్ కింగ్స్ రిటైర్ చేసుకునే ఆటగాళ్లు ఎవరు, ఎవరికి బిగ్ షాక్ ఇవ్వనున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. న్యూజిలాండ్ బ్యాటర్ డెవాన్ కాన్వేతో మూడేళ్ల అనుబంధం తర్వాత ఫ్రాంచైజీ నుంచి బయటకు వచ్చే అవకాశం ఉంది. విజయ్ శంకర్, రాహుల్ త్రిపాఠి, జామీ ఓవర్టన్ వంటి ఆటగాళ్లను కూడా తిరిగి వేలానికి పంపే అవకాశం ఉంది. తద్వారా ఫ్రాంచైజీ తమ



పర్స్‌ను పెంచుకునే అవకాశం ఉంది. చెన్నై తమ కోర్ గ్రూప్‌ను అలాగే ఉంచుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. అనుభవం, భవిష్యత్తు సామర్థ్యంతోపాటు జట్టు అవసరాల దృష్ట్యా ఈ ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్‌తో భారీ ట్రేడింగ్ జరగబోతున్నట్లుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జడేజా, సామ్ కరన్ బదులుగా సంజు శాంసన్: రాజస్థాన్ రాయల్స్‌తో సంజు శాంసన్ ట్రేడ్‌కు సంబంధించి సీఎస్కే చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ట్రేడ్‌లో రవీంద్ర జడేజా, సామ్ కరన్‌ను రాజస్థాన్ రాయల్స్‌కు ఇచ్చి, వారి నుంచి సంజు శాంసన్‌ను తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. టాప్-క్లాస్ ఆటగాళ్లను వేలంలో కొనుగోలు చేయడానికి మార్కెట్‌లోకి వెళ్లాలని చూస్తోంది. రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్‌తో పర్స్ పెరిగింది. దీంతో కామెరూన్ గ్రీన్ వంటి పెద్ద ఆటగాళ్ల కోసం ప్రయత్నించే అవకాశం ఉంది. గత మెగా వేలంలో సూపర్ కింగ్స్ రూ. 119.95 కోట్లు ఖర్చు చేయగా, చెన్నై వద్ద రూ. 0.05 కోట్లు మాత్రమే మిగిలాయి.

# ఇంకా కోలుకుని శ్రేయాస్ అయ్యర్..

భారత వన్డే జట్టు వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ స్వదేశానికి తిరిగి వచ్చాడు. గాయం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పట్టేలా ఉంది. అయ్యర్ పరిస్థితి మొదట అనుకున్న దానికంటే చాలా తీవ్రంగా ఉంది. ఈ సంఘటన తర్వాత ఒక సమయంలో, అతని ఆక్సిజన్ లెవల్స్ 50 కి పడిపోయింది. "అతను దాదాపు 10 నిమిషాలు సరిగ్గా నిలబడలేకపోయాడు. అతని చుట్టూ పూర్తిగా బ్లాక్‌అవుట్ ఏర్పడింది. అతను సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుంది" అని భారత బోర్డుకు ఒకరు తెలిపారు. నవంబర్ 30 నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌లో శ్రేయాస్ అయ్యర్ పాల్గొనడంపై ఇంకా సందేహాలు ఉన్నాయి. నవంబర్ 14 నుంచి ప్రారంభమయ్యే రెండు టెస్ట్ మ్యాచ్‌ల తర్వాత, భారత్ రాంచీ, రాయ్‌పూర్, విశాఖపట్నంలో మూడు వన్డేలు ఆడనుంది. ఇటీవలే ఆస్ట్రేలియా నుండి స్వదేశానికి తిరిగి వచ్చిన అయ్యర్ తనకు తగిలిన గాయం నుండి ఇంకా కోలుకోలేదని తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి ఫిట్‌గా ఉండటానికి మరింత సమయం అవసరమని వైద్యులు సూచించినట్లు సమాచారం. అయ్యర్ ఆరోగ్య స్థితి గురించి సెలక్షన్ కమిటీకి సమాచారం అందింది. వైద్య



నివేదికల ప్రకారం అతను ఫిట్‌గా ఉండటానికి దాదాపు ఒక నెల కన్నా ఎక్కువ సమయం పడుతుందని పేర్కొన్నారు. "అతను పూర్తిగా ఫిట్‌గా ఉండటానికి ఎక్కువ సమయం పడుతుంది. అతని గాయం తర్వాత బోర్డు, సెలక్షన్ కమిటీ తొందరపడటంలేదు. దక్షిణాఫ్రికా వన్డే సిరీస్‌లో అతను ఆడటం సందేహమే" అని భారత బోర్డులోని ఒక వర్గాలు ధృవీకరించాయి. అతను సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని భావిస్తున్నారు. గత వారం సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియా, భారత్ మధ్య జరిగిన 3వ వన్డే సందర్భంగా గాయపడిన అయ్యర్‌ను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. అలెక్స్ కారీని అవుట్ చేయడానికి డైవింగ్ క్యాచ్ తీసుకుంటూ అయ్యర్ నేలపై పడి గాయపడ్డాడు. పొత్తికడుపులో ప్లీహానికి గాయం కావడంతో అంతర్గత రక్తస్రావంతో ఆయనను సిడ్నీ ఆసుపత్రిలో చేర్చారు. అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లి గత వారం డిశ్చార్జ్ చేశారు.

# ముంబై ఇండియన్స్ రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల జాబితా సిద్ధం

ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తమ అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. ఆట పరంగా మిశ్రమ ఫలితాలను అందుకున్నప్పటికీ విజేతగా నిలవలేకపోయింది. అసాధారణ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకున్న ముంబై ఇండియన్స్.. క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. వరుస ఓటములతో టోర్నీని ప్రారంభించిన ముంబై ఇండియన్స్.. జస్‌ప్రీత్ బుమ్రా రాకతో విజయాల బాట పట్టింది. వరుసగా 6 విజయాలు నమోదు చేసి ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంది.ఎలిమినేటర్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి క్వాలిఫయర్-2కు అర్హత సాధించింది. కానీ కీలక మ్యాచ్‌లో తడబడింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ వైఫల్యం ముంబై ఓటమిని శాసించింది. ఫైనల్ చేరకున్నా ముంబై ఇండియన్స్ జట్టు బలంగానే ఉంది. కానీ ఐపీఎల్ 2026 సీజన్ కోసం ముంబై ఇండియన్స్ వ్యూహాత్మక మార్పులు చేయనుంది. జట్టు లోపాలను సరిదిద్దుకునేందుకు కొంతమంది ఆటగాళ్లను వదిలేసే అవకాశం ఉంది. వారి స్థానాల్లో ప్రత్యామ్నాయ ఆటగాళ్లను ఎంచుకోనుంది.ఐపీఎల్ 2025 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన దీపక్ చాహర్, సత్యనారయణ రాజు, ముజీబ్ ఉర్ రెహ్మాన్, రీస్ టోప్లీ, రాబిన్ మింజ్, కర్ణ్ శర్మలను రిలీజ్ చేయనుంది. తెలుగు ప్లేయర్ సత్యనారయణ రాజు 2 మ్యాచ్‌లు ఆడి 13.25 ఎకానమీతో ఒకే ఒక్క వికెట్ తీసాడు. రూ. 9.25 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన దీపక్ చాహర్ 14 మ్యాచ్‌లు ఆడి 11 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. గాయాలతో



సతమతమయ్యాడు. అఫ్గాన్ స్పిన్నర్ అల్లా ఘజన్‌ఫర్ కు రిప్లేస్‌మెంట్‌గా జట్టులోకి వచ్చిన ముజీబ్ ఉర్ రెహ్మాన్‌ను కూడా ముంబై వదిలేయనుంది. అతను ఒకే ఒక్క మ్యాచ్ ఆడి తీవ్రంగా నిరాశపర్చాడు.

ముంబై ఇండియన్స్ రిలీజ్ లిస్ట్(అంచనా):
దీపక్ చాహర్(రూ.9.25 కోట్లు), ముజీబ్ ఉర్ రెహ్మాన్(రూ.1.50 కోట్లు), రీస్ టోప్లీ(రూ.70 లక్షలు), రాబిన్ మింజ్(రూ.65 లక్షలు), కర్ణ్ శర్మ(రూ.50 లక్షలు)

ముంబై ఇండియన్స్ రిటైన్ లిస్ట్:
హార్దిక్ పాండ్యా(రూ. 18 కోట్లు), రోహిత్ శర్మ(రూ.16.30 కోట్లు), జస్‌ప్రీత్ బుమ్రా(రూ. 18 కోట్లు), సూర్యకుమార్ యాదవ్(రూ. 16.35 కోట్లు), తిలక్ వర్మ(రూ. 8 కోట్లు), నమన్ ధీర్(రూ. 5.25 కోట్లు), ట్రెంట్ బౌల్ట్(రూ. 12.50 కోట్లు), ర్యాన్ రికెల్టన్(రూ. కోటి), దీపక్ చాహర్(రూ. 9.25 కోట్లు), విల్ జాక్స్(రూ. 5.25 కోట్లు), అశ్వని కుమార్(రూ. 30 లక్షలు), మిచెల్ సాంట్నర్(రూ. 2 కోట్లు), క్రిష్ణన్ శ్రీజిత్(రూ. 30 లక్షలు), రాజ్ బవా(రూ. 30 లక్షలు), సత్యనారాయణ రాజు(రూ. 30 లక్షలు), అర్జున్ టెండూల్కర్(రూ. 30 లక్షలు), లిజాడ్ విలియమ్స్(రూ. 75 లక్షలు), విగ్నేష్ పుతుర్(రూ. 30 లక్షలు).

# ఆర్‌సీబీ ఆ ఇద్దర్నీ వదిలేయాలి

## ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2026 మినీ వేలానికి రంగం సిద్ధమవుతుంది. డిసెంబర్ చివరి వారంలో ఈ మినీ వేలాన్ని నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కసరత్తులు చేస్తోంది. నవంబర్ 15 లోపు పది ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను ప్రకటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఆయా ఫ్రాంచైజీలు వదిలేసే ఆటగాళ్ల గురించి తీవ్ర చర్చ జరుగుతుంది.ఈ నేపథ్యంలో ఆర్‌సీబీ ఫ్రాంచైజీ గురించి ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ 2025 ఛాంపియన్‌గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)లో పెద్దగా మార్పులు చేయాల్సిన అవసరం లేదని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. లియామ్ లివింగ్ స్టోన్, రసిఖ్



సలామ్ దార్ వదిలేస్తే జట్టు సెట్ అయిపోతుందని చెప్పాడు.'ఆర్‌సీబీ లియామ్ లివింగ్ స్టోన్, రసిఖ్ సలామ్‌దార్‌ను వదిలేస్తే సరిపోతుంది. మిగతావారిలో ఎవరిని వదులుకోకూడదు. జట్టు కూర్పు బాగున్నప్పుడు ఆటగాళ్లను వదిలేయాల్సిన అవసరం లేదు. ఈ సారి వారు రికార్డులు బద్దలు కొట్టారు. లివింగ్‌స్టోన్, రసిఖ్ సలామ్‌దార్‌లను తప్పా మిగతా వారిని రిలీజ్ చేయాల్సిన అవసరం లేదు. లివింగ్ స్టోన్‌ను చాలా ధర పెట్టి కొన్నారు. కానీ అతను ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. మిడిలార్డర్‌లో రజత్ పటీదార్‌కు తోడుగా మంచి బ్యాటర్‌ను తీసుకోవాలి. యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, జోష్ హాజెల్ వుడ్, రొమారియో షెపర్డ్, నువాన్ తుషార్‌లతో బౌలింగ్ విభాగం బలంగా ఉంది. బ్యాకప్ ఇండియన్ బౌలర్ కావాలనుకుంటే రసిఖ్‌ను వదిలేయవచ్చు. అతను అద్భుతమైన ఆటగాడే. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ అతను రూ. 6 కోట్ల భారీ ధర పలికాడు. ఆ డబ్బును వేరే ఆటగాడిపై ఖర్చు చేయవచ్చు. కృనాల్ పాండ్యా, సుయాష్ శర్మలతో స్పిన్ విభాగం కూడా పటిష్టంగానే ఉంది.'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో లివింగ్ స్టోన్‌ను రూ. 8.75 కోట్లకు కొనుగోలు చేయగా.. రసిఖ్ సలామ్‌దార్‌ను రూ. 6 కోట్లకు తీసుకుంది. కానీ ఈ ఇద్దరూ తీవ్రంగా నిరాశపర్చారు. ఐపీఎల్ 2025లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ.. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ తొలి టైటిల్‌ను ముద్దాడింది. దాంతో అభిమానుల సంబరాలు మిన్నంటాయి. కానీ ఈ విజయోత్సవం చివరకు విషాదంగా మిగిలిపోయింది. 11 మంది అమాయక అభిమానుల ప్రాణాలను తీసింది. మరోవైపు ఆర్‌సీబీ ఫ్రాంచైజీని ఆ జట్టు మేనేజ్‌మెంట్ అమ్మాలనుకుంటుంది. జట్టుకు కొత్త మేనేజ్‌మెంట్ రావడం ఖాయంగా.. రిటైన్ లిస్ట్‌పై ఆసక్తి నెలకొంది.

# డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే ఈ సిరీస్ గెలవాలి

## టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో ఫైనల్ చేరాలంటే సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో విజయం సాధించాలని టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ అన్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన సౌతాఫ్రికాను ఓడిస్తే డబ్ల్యూటీసీ సైకిల్‌లో అగ్రస్థానంలో నిలువవచ్చని అభిప్రాయపడ్డాడు.ఈ సైకిల్‌ను టీమిండియా డ్రాతో ప్రారంభించింది. ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో గెలుచుకుంది. డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా 61.5 విన్నింగ్ పర్సంటేజ్‌తో మూడో స్థానంలో కొనసాగుతుంది. ఆస్ట్రేలియా, శ్రీలంక టాప్-2లో కొనసాగుతున్నాయి.గత డబ్ల్యూటీసీ సైకిల్‌లో టీమిండియా తృటిలో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయింది. అగ్రస్థానంలో నిలిచి ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా ఫైనల్ చేరాయి. సౌతాఫ్రికా విజేతగా నిలిచింది. సౌతాఫ్రికాతో నవంబర్ 14 నుంచి రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ప్రారంభం కానుంది. కోల్‌కతా వేదికగా తొలి మ్యాచ్ జరగనుండగా.. ఇరు జట్లు ముమ్మరంగా సాధన చేస్తున్నాయి. ఈ సిరీస్‌కు ముందు పాకిస్థాన్‌లో పర్యటించిన సౌతాఫ్రికా రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసుకుంది. సౌతాఫ్రికాతో సిరీస్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన సిరాజ్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఈ సిరీస్ ఈ నయా డబ్ల్యూటీసీ సైకిల్‌కు చాలా కీలకం. ప్రత్యేకించి సౌతాఫ్రికా డిఫెండింగ్ ఛాంపియన్ కాబట్టి ఆ జట్టును ఓడిస్తే ఫైనల్ చేరే అవకాశాలు మెరుగవుతాయి. ఆ జట్టు పాకిస్థాన్‌తో 1-1తో డ్రా చేసుకున్నప్పటికీ.. మా ఫామ్‌పై మాకు నమ్మకం ఉంది. మేం సానుకూల వాతవరణాన్ని సృష్టించాం. ఇంగ్లండ్ పర్యటనలో మెరుగైన ప్రదర్శన చేశాం. వెస్టిండీస్‌పై సిరీజ్ గెలిచాం. వ్యక్తిగతంగా నేను మంచి లయతో బౌలింగ్ చేస్తున్నాను. దానిని సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నాను. బలమైన జట్టుతో ఆడుతున్నప్పుడు మెరుగుపర్చుకోవాల్సిన అంశాలు ఏంటో తెలుస్తాయి. ఈ సిరీస్‌లో ఎదురయ్యే సవాళ్ల కోసం నేను ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాను.'అని సిరాజ్ చెప్పుకొచ్చాడు. ఈ సైకిల్‌లో మహమ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఈ సైకిల్‌లో సిరాజ్ 7 మ్యాచ్‌లు ఆడి 26.54 సగటుతో 33 వికెట్లు పడగొట్టాడు.



# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లో అఖండ మెజార్టీతో గెలుపొందిన నవీన్ యాదవ్..



**అక్షర కలం నాగార్జున సాగర్ ప్రతినిధి..**

అనుముల మండలంలో మాజీ యూత్ అధ్యక్షుడు గౌని రాజ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరాగాంధీకి పూలమాలవేసి, స్వీట్స్ పంచి , బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి డివిజన్లో అత్యధిక మెజార్టీ రావడం గర్వకారణం. ఈ కార్యక్రమంలో హాలియా టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మిట్టపల్లి వాసులు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజాహార్ మోహినిద్దీన్, ఎస్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, తక్కెలపల్లి సైదులు, నకిరేకంటి సైదులు మాదిగ, కరెడ్ల నరసింహ, రంజిత్, నాగేష్, గోవర్ధన్, తోడేందుల రాజా శేఖర్, జంపాల అరవింద్,లింగాల మహేష్, వెంకటయ్య, శేఖర్, విగ్నేష్, లింగారెడ్డి, కోటేష్, హరి,బాలు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి చేప పిల్లల పంపిణీ షురూ...



**అక్షర కలం నాగార్జునసాగర్**

2025- 26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి రాయితీతో అందజేస్తున్న చేప పిల్లలను నాగార్జునసాగర్ రిజర్వాయర్లో పంపిణీ చేసే కార్యక్రమాన్ని నేటి నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. రాజారాం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

# కోటకొండ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా స్వయం పరిపాలన





**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 14.)**

నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామంలోని చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవం మరియు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ప్రభాకర్ తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ కోటకొండ జిహెచ్ఎం సునీత గారు విద్యార్థులకు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని క్రమశిక్షణ పట్టుదలతో చదివి మీరు కలలుగన్న జీవితాన్ని సహకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ యాదగిరి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం లో ప్రిన్సిపల్ గా కావ్య శ్రీ, కలెక్టర్ గా జువేరియా, డిఇఓ గా ముభాసిర్, తోపాటు 40 మంది విద్యార్థులు వివిధ పాత్రల్లో స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్నారు.

# "గర్భిణీ లకు భరోసా -102 అమ్మ ఒడి వాహనాలు "

**(అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14)**

నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాలలో 102 అమ్మఒడి, 8( మక్తల్-2, మద్దూర్-1, నారాయణపేట -2,మరికల్-1, ధన్వాడ -1, కోస్గి -1)వాహనాలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి గర్భిణీ గర్భం దాల్చిన అప్పటి నుంచి డెలివరీ అయ్యేంతవరకు, వారిని దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రక్త పరీక్షల కోసం లేదా స్కానింగ్ ల కోసం, మరియు చిన్న పిల్లలకు వ్యాక్సిన్ కోసం, ప్రభుత్వ హాస్పిటల్ లో సిజరిన్లు అయిన తర్వాత వారి యొక్క కుట్లు కూడా 102 నెంబర్ కి కాల్ చేస్తే వారే వచ్చి మీ ఇంటి దగ్గర నుంచి మిమ్మల్ని ఆ వాహనంలో జాగ్రత్త దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారు అక్కడ అక్కడ డాక్టర్లు పరీక్షించిన తర్వాత,పరీక్షల నిమిత్తం మళ్లీ వారినే ఉచితంగా హాస్పిటల్ నుంచి వారి స్వగ్రామానికి ఉచితంగా తరలిస్తున్నారు, గర్భిణీ స్త్రీలకు 102 అమ్మఒడి వాహనాలు వారికి ఎంతగానోఉపయోగపడుతున్నా ప్రజలు ప్రభుత్వానికి మరియు జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు,



# బీహార్ విజయంతో బిజెపి సంబరాలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14:**

బీహార్ లో జరిగిన ఎన్నికల్లో బిజెపి ఎన్డిఏ కూటమి అఖండ విజయం సాధించడంతో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. అనంతరం బిజెపి నేతలు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కూటమి బీహార్ లో అఖండ విజయం సాధించిందని, ఈ విజయానికి కారకులైన బీహార్ అఖండ ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన, ఎన్ని రకాల ఇబ్బందుల గురి చేసిన బీహార్ ప్రజలు మాత్రం బిజెపి పక్షాన నిలబడ్డారని తెలిపారు. దేశంలోని యువత, రైతులు, సామాన్య ప్రజానికం దేశ ప్రధాని నరేంద్ర మోడీకి అండగా నిలుస్తూ, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలపరుస్తూ, ఆయన ప్రధాన మంత్రిత్వాన్ని సమర్థిస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, బీహార్ లోని ప్రాంతీయ పార్టీలు కలిసి పోటీ చేసిన, ఎన్డీఏ ప్రభుత్వం మ్యాజిక్ ఫిగర్ ను దాటి, అధికారాన్ని చేపట్టబోతుందని, ఇది అద్భుతమైన విజయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, పబ్బతినేని కమలాకర్ రావు, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, తోట మల్లికార్జున్, సత్రం రమేష్, అమిర్ శెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రవర్తి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం పట్ల మందమర్రి పట్టణంలో సంబరాలు



**మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 14 అక్షర కలం ప్రతినిధి:-**

జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయకేతనం పట్ల శుక్రవారం మందమర్రి పట్టణంలో బాణాసంచా పేల్చి, మిఠాయి పంపిణీ చేశారు .ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ .. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను చూసి ప్రజలు మళ్లీ కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టడం జరిగిందని, కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి జూబ్లీహిల్స్ ఇంచార్జ్ ఉండి కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా అహర్నిశలు కృషి చేయడం జరిగిందని, ప్రతి గడపగడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసి జూబ్లీహిల్స్ గెలుపుకు కృషిచేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి మరో ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కి మందమర్రి పట్టణ కాంగ్రెస్ తరపున శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. జమీల్ ఎస్సీ సెల్ నాయకులు ఆకారం రమేష్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, గుడ్ల రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్, బండి శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు సట్ల సంతోష్, మాయ తిరుపతి, రండ్ల నరసింహ, అందుగుల లక్ష్మణ్, నూతి అంజి, వేణు, ఎర్ర రాజు, వనం నరసయ్య, తూముల శ్రీనివాస్, గట్ల సారంగపాణి, రాజేష్, మొగిలి రమేష్ పాల్గొన్నారు.

# శాస్త్ర స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**అక్షరకలం సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా కేంద్రం సెవెన్ స్టార్ హోటల్ దగ్గర శాస్త్ర స్కూల్ లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించే ఉద్దేశ్యంతో పలు వివిధ జాతీయ నాయకుల, దేశమూర్తుల, వేషాధరణలతోపాటు,క్విజ్ ప్రోగ్రాములు, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శీల్డులు, మెమెంటోలు అందజేసి ప్రోత్సహించారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు విద్యతో పాటు ఆటపాటలు కూడా అంతే ముఖ్యమని ఉపాధ్యాయులు గుర్తు చేశారు. ఈ వేడుకల్లో స్కూల్ చైర్మన్ మైనం చంద్రశేఖర్, డైరెక్టర్స్ కరుణ రావు, పుష్పలత ,ప్రిన్సిపాల్ టి నాగరాజు, ఏవో సురేందర్ నాయుడు,ఉపాధ్యాయులు, స్టాఫ్ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను సన్మానించిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

**అక్షర కలం హైదరాబాద్**

జూబ్లీహిల్స్ నియోజవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ గెలుపు పట్ల కొత్తపల్లి తిరుపతి హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా



కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.అనంతరం కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నవీన్ యాదవ్ పైన సోషల్ మీడియా వేదిక గా అనేక దుష్ప్రచారాలు చేసిన కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను 25 వేల మెజారిటీతో గెలిపించడం ఆనందంగా ఉందన్నారు. ఉప ఎన్నికల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహద పడ్డ ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అజారుద్దీన్, మంత్రి వివేక్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు ఓయూ జేఏసీ నాయకులు, కవులు కళాకారులు, మేధావులకు,ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో రమేష్, రాజేందర్, శివాజీ, అరుణ్, ముక్క రమేష్, చరణ్, శ్రీను, సురేష్, నాగరాజు, సంతోష్, నరేష్ ఇతరులు పాల్గొన్నారు.

# భారత ప్రథమ ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు.





**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 14.)**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిమళపురంలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారత ప్రథమ ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "నేటి పిల్లలే రేపటి పౌరులు" అని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండాలని సూచించారు. చదువు ద్వారా ఏదైనా సాధించడం సాధ్యమని, చదువు చాలా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో మిడ్-ఇయర్ షోకేస్‌ను కూడా నిర్వహించారు. విద్యార్థులు కార్యకలాపాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించగా, కలెక్టర్ వారు ఈ ప్రదర్శనలను సందర్శించి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇసుక డంపులు సీజ్ చేసిన పోలీసులు

**వలిగొండ నవంబర్ 14 అక్షరకలం:**



మూసి పరివాహక ప్రాంతం నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక ను అక్రమంగా నిల్వ చేసి ఇతరుల అవసరాలకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేసి ఇసుక డంపులను సీజ్ చేశారు.ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన బొడిగె అశోక్,బొడిగె నవీన్ లు,ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మూసీ పరీవాహక ప్రాంతం నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలించి లింగరాజుపల్లి గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేయడంతో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి 30 టన్నుల ఇసుక డంపును సీజ్ చేశారు.వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

# నవీనన్నకు జూబ్లీహిల్స్ MLA గెలిచిన సందర్భంగా సాల్వా కప్పి శుభాకాంక్షలు తెలిపిన గోలి శ్రావణి రెడ్డి నల్లగొండ జిల్లా ప్రచార కమిటి కన్వీనర్



అక్షర కలం
తెలుగు దినపత్రిక

# ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం కల్పించి, పారదర్శక పాలన అందించేలా, జవాబుదారీ తనాన్ని పెంచేలా చేయడమే సమాచార హక్కు చట్టం ఉద్దేశం

## సమాచార హక్కు చట్టం స్టేట్ చీఫ్ కమిషనర్ జీ. చంద్రశేఖర్ రెడ్డి

(అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 14.)

ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా, జవాబుదారీ తనాన్ని పెంచల చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని స్టేట్ చీఫ్ సమాచార కమిషనర్ జీ. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం–2005పై పిఐఓ లు, ఏపీఐఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు చంద్రశేఖర్ రెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మోసినా ఫర్వీన్ హాజరయ్యారు. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సమాచార కమిషనర్లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ సంచిత్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూల మొక్కలను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... తాను నారాయణ పేట లో డీపీఏపీ గా 25 సంవత్సరాల క్రితం పని చేశానని, అప్పట్లో ఇక్కడ ఆముదాలు, కుసుమలు పండించే వారని గుర్తు చేశారు. ఇక్కడికి రావడం సంతోషంగా ఉందని చెప్పారు. సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం అని తెలిపారు. నారాయణ పేట జిల్లాలో చాలా తక్కువ పెండింగ్ కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తే పూర్తిగా సమస్య తీరుతుందని ఆయన తెలిపారు. పి ఐ ఓ లు, ఏపీఐవోలు సమాచార హక్కు చట్టం అంటే తప్పించుకునే ధోరణిని వదిలేసి, ఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని, రాష్ట్రంలో నారాయణ పేట జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేలా చేయాలని సూచించారు. పి ఐ ఓ స్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని, తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు. వెనుక బడిన జిల్లా లో చట్టంపై అవగాహన ఉందని, అందుకే తాము అవగాహన కల్పించేందుకు వచ్చామన్నారు.






జిల్లా ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా సత్వర పరిష్కారం చేయాలని వచ్చాం అన్నారు. ఆర్టీఐ లో రెండు రకాలు అడిగితే ఇచ్చే సమాచారం, అడగక పోయినా ఇచ్చే సమాచారం అని ఆయన చెప్పారు. మేరా పైసా .. మేరా ఇసాబ్ అనేది ఒక ఇంటికి పరిమిత మైనదని, అదే ఒక గ్రామం విషయానికి వస్తే హమారా పైసా... హమారా ఇసాబ్ అనే ప్రశ్నతో ఆర్టీఐ ఉద్భవించిందన్నారు. ఆర్టీఐ చట్టం, సెక్షన్స్ ల పుస్తకాలు ఉన్నాయని, కలెక్టర్ ద్వారా అందరికి వాటిని పంపిస్తామని ఆయన తెలిపారు. గత మూడున్నర ఎళ్ళుగా సమాచార కమిషనర్ల నియామకం లేకపోవడంతో చాలా అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ఈ జిల్లాల పర్యటన ద్వారా అందరికీ అవగాహన కల్పించి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీఐ ద్వారా సమాచారం పొందే వివిధ మార్గాల గురించి ఆయన క్లుప్తంగా వివరించారు. నిజానికి ఆర్టీఐ ద్వారా 90 శాతం సమాచారం ఇస్తున్నామని, 10 శాతం మాత్రమే అప్పీలుకు వస్తున్నాయని చెప్పారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ –1 పివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పథకాలను సక్రమంగా అమలు చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం పాత్ర కీలకమని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసాన్ని కలుగజేస్తుందని, ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేసే బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు, అందులో పి ఐ ఓ, ఏపీఐవో వివరాలు, అదేవిధంగా ప్రభుత్వ అధికారుల బాధ్యతలను తెలియజేసే 4(1)(బి ) తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం ఆర్టీఏ యాక్ట్ అని ఆయన తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, హియరింగ్ కు వచ్చినప్పుడు రికార్డులు లేవని సమాధానం ఇవ్వ రాదని ఆయన తెలిపారు. చట్టాన్ని, 61 సెక్షన్ ను పూర్తిగా అర్థం చేసుకోవాలని, జిల్లాలో ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేద్దామని ఆయన సూచించారు. సమాచార కమిషనర్ – 2 మౌసినా ఫర్వీన్ మాట్లాడుతూ...గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో సమాచార కమిషన్ కు కమిషనర్ల నియామకం లేకపోవడంతో 18 వేల అప్పీళ్లు పెండింగ్ లో ఉన్నాయని, మే నెలలో కమిషనర్ల నియామకం జరిగిందని, అందుకే తాము జిల్లాల పర్యటన ద్వారా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. పీఐవో లు లేనిదే ఏం చేయలేమని చెప్పారు. ఆర్టీఐ దరఖాస్తులను ముందు క్షుణ్ణంగా చదవాలని, వాళ్ళు ఏం అడిగారు ? మీరు ఏం ఇస్తున్నారో రెండు కాలమ్స్ వేసుకుని సమాచారం ఇవ్వాలన్నారు. దరఖాస్తులకు సమాచారం ఇవ్వగలిగేలా ఉన్నప్పటికీ కొందరు ఇతరులకు బదిలీ చేస్తున్నారని, అలా అనవసరంగా బదిలీ చేయవద్దని సూచించారు. 63 కి ఎప్పుడు బదిలీ చేయాలో తెలుసుకోవాలన్నారు. దరఖాస్తు వచ్చిన 5 రోజుల్లో సమాచారం ఇవ్వాలని, లేదా అది ఎవరి శాఖ కు చెందిందో వారికి బదిలీ చేయాలని ఆమె సూచించారు. సెక్షన్ 11 ను ఫాలో చేయాలన్నారు. మొత్తం 31 సెక్షన్ల తో ఉన్న చట్టంలో 11, 12 సెక్షన్లు ముఖ్యం అని ఆమె తెలిపారు. అవగాహన లేనందున దరఖాస్తులు హియరింగ్ వరకు వస్తున్నాయని, ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే వారికి మీ పట్ల ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుందని ఆమె తెలియజేశారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ



మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 14 అక్షర కలం ప్రతినిధి:-

మందమర్రి మండలంలోని సండ్రోనిపల్లి రైతు వేదిక వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి ఇ. సురేఖ. రైతులకు వరి ధాన్యంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు వివరించి కొనుగోలు కేంద్రమునకు వచ్చిన ధాన్యం వివరాలను రైతు వారిగా నమోదు చేసిన రిజిస్టర్ లను పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు రాయమల్లు,కమల మనోహర్ రావు, గందె రామచందర్, ఆసంపల్లి రాజయ్య, అన్నం మధునయ్య, రమేష్, కలీం, మల్లేష్, పంచాయతీ కార్యదర్శి సవ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి కార్యాచరణ

### బ్లాక్ స్పాట్‌లలో ప్రత్యేక తనిఖీలు



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14:

జిల్లాలోని మందమర్రి పోలీస్ సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ పర్యవేక్షణలో మందమర్రి సర్కిల్ పోలీసులు కార్యాచరణను ప్రారంభించారు. ఈ ప్రయత్నంలో భాగంగా, మందమర్రి సర్కిల్ పరిధిలో గతంలో ప్రమాదాలు అధికంగా జరిగిన ప్రాంతాలు బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి, స్థానిక అధికారులతో కలిసి శుక్రవారం సంయుక్త తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ లతో కలిసి బ్లాక్ స్పాట్‌లను పరిశీలించారు. శ్రీనివాస్



గార్డెన్ నుండి బొక్కలగుట్ట ఎక్స్ రోడ్ వరకు ఉన్న రహదారిపై, వాహనాల వేగాన్ని తగ్గించడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, స్పష్టమైన సూచిక బోర్డులు, రాత్రి వేళల్లో రహదారిపై మంచి దృశ్యమానత కోసం రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన చర్యలపై సంబంధిత అధికారులతో కూలంకషంగా చర్చించి, తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారి దగ్గరలో నివసించే గ్రామ ప్రజలు కేవలం నిర్దేశిత ప్రదేశాల వద్ద మాత్రమే రోడ్డును దాటాలని, నిబంధనలు పాటించని పక్షంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, రైతులు వారి పశువులను రోడ్లపైకి విడిచిపెట్టవద్దని కోరారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించడానికి పోలీసుల ఈ కృషిని నిరంతరం కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జహార్ లాల్ నెహ్రూ జయంతి

### నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

అక్షరకలం నల్లగొండ

దేశాభివృద్ధికి జవహర్ లాల్ నెహ్రూ ఎంతో కృషి చేశారని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. దేశ మొదటి ప్రధాని పండిట్ జహర్ లాల్ జయంతి సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్లో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు తో పాటు దేశంలో ఎన్నో బహుళార్థక ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి జవహర్లాల్ నెహ్రూ అని కొనియాడారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆశాయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ ఆఫీజ్ ఖాన్, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్,



డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గాదే వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, అల్లి సుభాష్ యాదవ్, బషీర్, గంగుల సైదులు, పిల్లి రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నల్గొండ పట్టణ అధ్యక్షులు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, జహంగీర్ బాబా, పాదం అనిల్ కుమార్,ముజ్జు,పెరిక అంజయ్య, పెరిక చిట్టి, చింతపల్లి గోపాల్, రంజిత్ పాల్గొన్నారు.

## ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

అక్షరకలం నల్గొండ టౌన్

58వ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం ప్రారంభించారు. గ్రంథాలయ పితామహుడు డా.యస్.ఆర్. రంగనాదం చిత్రపటానికి, బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ, సరస్వతి చిత్రపటాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ, అధ్యక్షులు యం.ఎ. హఫీజా ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ



మున్సిపల్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ రెడ్డి పూలమాలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు యం.ఎ. హఫీజాఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.10 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని టౌన్‌హాల్ సమీపంలో త్వరలో నూతన భవన శంకుస్థాప న చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు గాదె వినోద్ రెడ్డి, మాట్లాడుతూ గ్రంథాలయ పాఠకులు గ్రంథాలయాన్ని వినియోగించుకుని ఉద్యోగాలు సాధించాలన్నారు.అనంతరం రిటైర్డ్ కలెక్టర్ చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ నేను చదువుకునే రోజుల్లో టీ.వీలు, ఇంటర్నెట్ లేని కాలంలో లైబ్రరీలో చదువుకుని ఐ.ఏ.యస్.సాదించానన్నారు. షార్ట్‌కట్ చదువులు పద్దూ, పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకురి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కత్తుల కోటి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి సహకార వారోత్సవాలను జయప్రదం చేయండి

### డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నల్లగొండ జిల్లా కేంద్రంలోని డిసిసిబి కేంద్ర బ్యాంకులో వారం రోజులపాటు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ కుంభ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సహకార వారోత్సవాల్లో భాగంగా డీసీసీబీ కేంద్ర బ్యాంకులో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వారోత్సవాలను విజయవంతం



కోసం సిబ్బంది, వ్యవస్థాపకులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వారోత్సవాల్లో భాగంగా ఉమ్మడి డిసిసిబి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. రాబోయే రోజులలో నల్లగొండ డిసిసిబి ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళిక రచిస్తున్నట్టు వెల్లడించారు. నలగొండ డిసిసిబిని పురోగతిలో నిలిపేందుకు రూ.4వేల కోట్లు రీచ్ కావాలని టార్గెట్ పెట్టుకున్నట్టు, దీనిలో భాగంగా ఇప్పటివరకు రూ.3500 కోట్లు సేకరించినట్టు ప్రకటించారు.ఈ సంవత్సరం తీసేసి రూ.60 కోట్ల లాభాల్లో ముందుకు పోవాలని కృత నిశ్చయంతో కృషి చేస్తున్నామని వెల్లడించారు.దీనికి సహకార సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరిస్తున్నట్టు ప్రకటించారు. నల్లగొండ జిల్లాలో సహకార బ్యాంకు అభివృద్ధి కోసం సహకార కుబేర కార్యక్రమం లాంటి నూతన కార్యక్రమాన్ని చేపట్టినట్టు దీనికి రూ.100 కోట్లు డిసెంబర్ 31 వరకు డిపాజిట్ సేకరించాలని టార్గెట్ పెట్టుకున్నట్టు ప్రకటించారు. ఇప్పటివరకు రూ.20 కోట్లు సేకరించామన్నారు. సహకార బ్యాంకు ద్వారా కాకుండా బంగారం పై మిత్తి తక్కువతో గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించనున్నారు. దీంతోపాటు హౌసింగ్ రుణాలు, ఎడ్యుకేషన్, సెల్ఫ్ హెల్ప్ రుణాలు అందిస్తున్నామన్నారు. మహిళా సంఘాల రుణాలు అందించడానికి ఉమ్మడి మూడు జిల్లాల డిఆర్డిఏ పీడీలు, ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి లను మా సిబ్బంది కలుస్తున్నట్టు ప్రకటించారు. రాబోయే రోజులలో నల్లగొండ డిసిసిబిని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిరుపేలా కృషి చేస్తున్నామన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో కరీంనగర్ మొదటి స్థానంలో నల్లగొండ రెండో స్థానంలో ఉందన్నారు. కరీంనగర్ ను అధిగమించి నల్గొండ మొదటి స్థానం తీసుకురావడం కోసం కృషి చేస్తున్నట్టు వెల్లడించారు.నల్లగొండ డిసిసిబి ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 41 బ్రాంచీలలో రైతులకు రుణాలు సేవలు అందిస్తున్నామన్నారు.వచ్చే నెలలో మరో నూతన ఆర్ బ్రాంచీలు ప్రారంభించనున్నామన్నారు. నూతన బ్రాంచీలు చిలుకూరు, మోతే, శాలిగౌరారం, పెద్దవూర, నాంపల్లి, మిర్యాలగూడలో బ్రాంచ్ లు ప్రారంభించనున్నట్టు వెల్లడించారు.

## టీజేఎస్ ప్లీనరీని విజయవంతం చేయండి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14:

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సుచిత్ర ఫంక్షన్ హాల్లో నవంబర్ 16న తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా ప్లీనరీ నిర్వహించడం జరుగుతుందని ఈ ప్లీనరీకి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి బాబన్న కోరారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో శుక్రవారం ప్లీనరీ వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాబన్న మాట్లాడుతూ, ఈ ప్లీనరి కి ఎమ్మెల్సీ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ ప్లీనరీలో పలు సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిజేఎస్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ రెడ్డి, విద్యార్థి, యువజన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్, సిరాజ్, నాయకులు సమ్ము రాజయ్య లు పాల్గొన్నారు.



# ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చు

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14:**

ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మధుమేహం, రక్తపోటులను నియంత్రించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన మధుమేహం, రక్తపోటు పరీక్షల కార్యక్రమానికి జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా అనిత, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, వైద్యాధికారులతో కలిసి హాజరై మొదటగా పరీక్షలు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్యసిరికి సరైన జీవనశైలి అనే నినాదంతో ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వైద్య-ఆరోగ్యశాఖ తరుపున మధుమేహ నివారణ చికిత్సల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించడం జరుగుతుందనని తెలిపారు. పరీక్షలు చేయడం, చికిత్స అందించడం, డయాబెటిస్ వెల్ బీయింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధుమేహ వ్యాధి శరీర భాగాలను దెబ్బతీస్తుందని, దేశంలో డయాబెటిస్ ఆందోళనకర స్థాయిలో విస్తరిస్తుందని, మధుమేహం అంటే రక్తంలో గ్లూకోజ్ శాతం సాధారణం కంటే అధికంగా ఉండటం, మధుమేహాన్ని నిర్లక్ష్యం చేస్తే కీలకమైన అవయవాలు దెబ్బతింటాయని, చికిత్సతో పాటు నివారించడం ముఖ్యమని తెలిపారు. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గడం, ఉత్పత్తి అయిన ఇన్సులిన్ నిరుపయోగంగా మారడం వలన మధుమేహ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. వయోజనులలో ఎక్కువగా కనిపిస్తుందని, అనారోగ్యకర ఆహార అలవాట్లు, ఆధునిక జీవనశైలి, అధిక స్థాయిలో కొవ్వు, ఆమ్లాలు, పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, మద్యపానం తీసుకోవడం వలన కాలేయం, ప్లీహం ప్రభావితమై పని తీరు మందగిస్తుందని, తద్వారా మధుమేహం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 24 వేల 430 మందిలో మధుమేహాన్ని గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని, జిల్లాలో 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కార్యక్రమాల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చని, లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేసుకొని మందులు వాడటం వలన నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో 92 మంది అధికారులు, సిబ్బంది మధుమేహం, రక్తపోటు పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా అప్పాల ప్రసాద్, ప్రోగ్రాం ఇన్చార్జ్ లింగారెడ్డి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14:**

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి శాంతి కపోతాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, తదనుగుణంగా అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నత చదువులకు పాఠశాల విద్య పునాది వంటిదని, పాఠశాలలలో విద్యార్థులకు ఏకాగ్రత, క్రమశిక్షణ అలవాటు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లల భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని తెలిపారు. పాఠశాలలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి దోహదపడటంతో పాటు ఖాళీ సమయంలో విద్యార్థులకు చదువు ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి గుర్రం రాజేష్ గౌడ్ తన సొంత ఖర్చుతో పాఠశాలలో బోర్, పింఛన్ తో కూడిన ప్రహరీతో పాటు విద్యార్థులకు సౌకర్యవంతంగా త్రాగునీటి సదుపాయాన్ని కల్పించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేసిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**చిట్యాల : ( నవంబర్ 14 ) అక్షర కలం**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆపన్న హస్తం లాంటిదని అర్హులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోవీ ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాలకూరి చంద్రయ్య ఇటీవల అనారోగ్యం తో ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందాడు. అతడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో ఆస్పత్రి చికిత్స ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన 10,500 చెక్కును బాధితుని భార్య ఇందిరా కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, గుత్తా రవీందర్ రెడ్డి, అనంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే.. దేశ ప్రగతికి మూలాలు..

### బాలల దినోత్సవం సందర్భంగా "ప్రాజెక్టు శుద్ధి" అనే నూతన కార్యక్రమం ప్రారంభించిన జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్, ఐపీయస్.

### చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలివైన పిల్లలు.. మత్తు లేని జీవితం! అనే నినాదం ఇచ్చిన ఎస్పీ

**అక్షర కలం నల్లగొండ**

బాలల దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని సెయింట్ అల్ఫోన్సస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా యస్పి గారు ముఖ్యతిధిగా హాజరై, చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ 'నేటి బాలలే.. దేశ ప్రగతికి మూలాలు. ' అని అభివృద్ధి లో పరుగులు పెడుతున్న నేటి కంప్యూటర్ యుగంలో పోటీ పడవలసిన వయసులోనే మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ






మాదకద్రవ్యాలు సేవించడం ఆరోగ్యంపై ప్రభావితం,సామాజిక అసమానత,ఆర్థికంగా మరియు భవిష్యత్ పై పడే ప్రభావాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తూ పిల్లలకు అవగాహన కల్పించారు.బాల్యం ఎంతో అందమైనదని ఈ పరిస్థితుల్లో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రమ శిక్షణ తో చదువుపై దృష్టి సారించాలని తెలుపారు. తల్లితండ్రులు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తమ పిల్లల యొక్క భవిష్యత్తు కార్యాచరణ పై దృష్టి సారించి వారి యొక్క జీవితాల్లో వెలుగులు పొందే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా అవసరం ఉన్నదని అన్నారు.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ పేరుతో అనేకమంది మాదకద్రవ్యాలకు అలవాటు పడిన యువకులను వారిలో పరివర్తన్ కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా ప్రాజెక్టు శుద్ధి అనే నూతన కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టు శుద్ధి కార్యక్రమం ద్వారా బాలల దినోత్సవ రోజు నుండి మా పోలీస్ సిబ్బంది, పాఠశాల, కళాశాలలను సందర్శిస్తూ, విద్యార్థులకు మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలుగు అనర్థాల పై అవగాహన కల్పించడం జరుగుతుందని, తద్వారా సమాజంలో మెరుగైన యువతను తీర్చిదిద్దే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి కె శివరాం రెడ్డి,యస్బి సి.ఐ రాము,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఎస్సై లచ్చి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ రెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగస్తుల అసోసియేషన్ (సామాజిక సేవ) భవనంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించి తదుపరి జిల్లా సంఘ ఎన్నికలు నిర్వహించడం జరిగింది.



**అక్షర కలం నల్లగొండ**

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీ జి వెంకట్ రెడ్డి గారు అధ్యక్షోపన్యాసము చేస్తూ గతంలో మరియు ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి లో భాగంగా భవన నిర్మాణం గురించి వివరించారు. పెన్షనర్లకు సంబంధించిన సమస్యల గురించి జిల్లా పక్షాన చేపట్టిన కార్యక్రమాల తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె శ్రీశైలం గారు గత పీరియడులో సంఘము చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి తమ నివేదిక ద్వారా తెలిపారు తదుపరి ఆర్థిక నివేదికను కోశాధికారి జి మోహన్ రెడ్డి గారు గత కాలానికి చెందిన ఆర్థిక వ్యవహారాల నివేదికను సమర్పించి నారు. తదుపరి సభ్యులందరూ నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించినారు. తదుపరి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జి దామోదర్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం పెన్షనర్ల సమస్యలు రావలసిన ఐదు కరువుల భత్యంల గురించి అట్లే ఈ హెచ్ ఎస్ కార్డుల ద్వారా నగదు రహిత వైద్య సేవల సాధించుట కొరకు సంఘ పక్షాన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి



వివిధ సందర్భాల్లో నివేదికల ద్వారా అర్థిస్తూ చేసిన కృషి గురించి తెలిపారు. అట్లే జిల్లా సంఘ కార్యవర్గ ఎన్నికలను సభ్యులంతా సభ్యులంతా ఏకగ్రీవంగా ఐకమత్యముతో ఉండి ఎన్నుకోవాలని సూచించారు. తర్వాత భవన కమిటీ అధ్యక్షులు శ్రీ గాయం నారాయణరెడ్డి గారు ప్రసంగిస్తూ జిల్లాలోని వివిధ మండల శాఖలకు భవనాల ఏర్పాటు, నిర్మాణం గురించి జరిగిన ప్రయత్నాలలో ఎదుర్కొన్న సమస్యల, సాధించిన విషయాల గురించి క్షుణ్ణంగా తెలిపారు. తదుపరి సమావేశాన్ని ఎన్నికల నిర్వహణ అధికారి శ్రీ కె మోహన్ రెడ్డి గారికి స్వాధీన పరచడం జరిగింది. వారి ఆధ్వర్యంలో ఈ క్రింద సూచించిన నివేదిక ప్రకారం సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన తదుపరి అందరి చేత ప్రమాణస్వీకారం చేయించనైనది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రంగయ్య, అసోసియేట్ అధ్యక్షులు మోహన్ రావు ఉపాధ్యక్షులు యుగేందర్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణయ్య కార్యదర్శులు కే నారాయణరెడ్డి, బి లింగయ్య, ఎండి హుస్సేన్ ప్రచార కార్యదర్శి ఎం శంకర్ రెడ్డి సంయుక్త కార్యదర్శులు సంతోష్ రెడ్డి, యాదగిరి, వెంకట్ రెడ్డి గారలు మరియు వివిధ మండలాల నుండి నూతనంగా ఎన్నిక కాబడి వచ్చిన అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## అత్యాధునిక మొబైల్ ఎ ఐ ఆధారిత ఎక్సరే స్కానింగ్ క్యాంపును ప్రారంభించిన జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐపీయస్ .

### ఈ అవకాశాన్ని పోలీస్ సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోండి -జిల్లా యస్పి

**అక్షర కలం నల్లగొండ**

పోలీస్ సిబ్బంది విది నిర్వహణే కాకుండా వారి ఆరోగ్య సంక్షేమం దృష్ట్యా జిల్లా ఎస్పీ గారి ప్రత్యేక చొరవతో పోలీస్ సిబ్బంది,వారి కుటుంబ సభ్యులకు జిల్లా క్షయ నివారణ కేంద్రం సహకారంతో ఆధునిక ఏఐ టెక్నాలజీతో కూడిన సరే స్కానింగ్ మరియు ఇతర వ్యాధుల ఆరోగ్య శిబిరం ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆరోగ్య కేంద్రం నందు ఎస్పీ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో రూపొందించిన పరికరాలతో ఈ శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈరోజు నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ మొబైల్ శిబిరం నిర్వహించబడుతుందని అన్నారు.ఈ శిబిరంలో ఛాతి కి సంబంధించిన వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ ఆర్ డి.ఎస్పి శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, డాక్టర్ ప్రదీప్,రవి ప్రసాద్,జమాల్,సూపర్వైజర్ బి. అనిల్ కుమార్, ఎం సైదులు, వెంకటరెడ్డి,సయాదుద్దీన్, ఇనాయత్ అలీ,లెనిన్ పాల్గొన్నారు







## సీఎం ఆర్ ఎఫ్ పథకం మంజూరు..

**అక్షర కలం నల్లగొండ**

నల్లగొండ క్యాంపు కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా మంజూరు అయిన (15,20,500 రూపాయల) చెక్ లను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ " పేదల సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో అమలు అవుతున్నాయని ఆయన చెప్పారు.



సీఎం ఆర్ ఎఫ్ పథకం చాలా ఉపయోగకరమైన పథకమని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా పెదప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు.అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి బదులు.... ప్రైవేట్ మెడికల్ కన్సల్టెన్సీ అని బోర్డు పెట్టండి



**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో పేద మధ్య తరగతి వారు ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే వారి వద్ద స్తోమత లేకపోతే ఈ ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీని తట్టుకోలేక వారు ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం కోసం ఏరియా ఆసుపత్రికి వెళ్తారు. కానీ ఈమధ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లాలి అన్న కూడా దోపిడీకి గురవుతావేమో అని చాలావరకు ఆలోచిస్తున్నారు. ఎందుకంటే అక్కడ మందులు రక్త పరీక్షలు స్కానింగ్ అన్ని డ్యూటీ డాక్టర్లే బయటికి రాస్తున్నారు. వారే స్వయంగా ప్రైవేటు యాజమాన్యం వారికి ఫోన్ చేసి మరి రప్పిస్తున్నారు. అసలు ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలు మరియు స్కానింగ్ సెంటర్ పుస్తకాలు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎందుకుంటున్నాయి. ఆ రక్త పరీక్ష కేంద్రాల వారు మరియు స్కానింగ్ సెంటర్ వారికి ప్రభుత్వం నుంచి గాని జిల్లా కలెక్టర్ నుంచి గాని ఏమైనా ప్రత్యేక అనుమతులు ఉన్నాయా. అసలు రెండు వందల పడకల సామర్థ్యం ఉన్న ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు చేయాలి. అలాగే ఇక్కడ ఉన్న ఎక్స్ రే మరియు స్కానింగ్ అనేది ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండి ఇరవై నాలుగు గంటలు టెక్నీషియన్లు కూడా ఉండాలి కాని అసలు రక్త పరీక్షలు ఎక్కడ చేపించుకోవాలి అనేది డ్యూటీ డాక్టర్లు ఎందుకు చెప్తున్నారు. ఏ స్కానింగ్ సెంటర్ కి వెళ్ళాలనిది కూడా ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ పుస్తకాలు అసలు ఏరియా ఆసుపత్రిలో లో ఎందుకుంటున్నాయి. ఇందులో డ్యూటీ డాక్టర్ల కమిషన్ ఎంత అనేది తెలియాల్సి ఉంది. చాలావరకు అవసరం ఉన్నా లేకపోయినా వీరు రక్త పరీక్షలను మరియు స్కానింగ్ లను ప్రైవేట్ వాటికి రాస్తున్నారు. అంతేకాకుండా ఎవరు ఏ ప్రైవేటు ఆసుపత్రి కి వెళ్లాలి అనేది కూడా డ్యూటీ డాక్టర్లే సలహాలిస్తున్నారని అవసరమైతే వారే ప్రైవేట్ అంబులెన్స్ వారికి కూడా ఫోన్ చేసిన రప్పిస్తున్నారు ఇలాంటి సందర్భాలలో ఆసుపత్రికి వచ్చే రోగులు గాని బాధితులు గాని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినా కూడా డబ్బులు ఖర్చవుతున్నాయని అసలు ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను ఎందుకు వాడుకలోకి తీసుకొని రావడం లేదు అని, అలాగే రక్త పరీక్షలు ఎందుకు బయటకు పంపిస్తున్నారు రెండు వందల పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో అవి ఎందుకు చేయడం లేదు అనేది తెలియాల్సి ఉంది. అలాగే స్కానింగ్ కూడా ఉన్నప్పటికీ దానిని ఇరవై నాలుగు గంటలు ఎందుకు అందుబాటులోకి తీసుకొని రావడం లేదని చేయాల్సి ఉంది. సిబ్బంది కొరత ఉంటే ఎవరు వారిని తెప్పించుకోవాలి. రెగ్యులర్ సిబ్బంది లేకపోతే కాంట్రాక్ట్ పద్ధతిలో నియమకాలు చేపట్టి అన్ని పరీక్షలు స్కానింగ్లు వాడుకులకు తీసుకుని రావాలి అని అసలు ప్రభుత్వం ఏరియా ఆసుపత్రి అంటేనే అన్ని రకాల సదుపాయాలు అన్ని రకాల పరీక్షలు స్కానింగ్లు సర్జరీలు డాక్టర్లు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండాలి. అలాంటిది వీటికి ఒక సమయం కేటాయించడం ఏంటి అనేది కూడా విచారణ చేపట్టాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ప్రైవేట్ మెడికల్ దందా కు సహకరిస్తున్న సిబ్బందిని ఎటువంటి పక్షపాతం లేకుండా వారి మీద చర్యలు తీసుకోవాలి

**డిసిహెచ్ఎస్ మరియు డి ఎం హెచ్ ఓ సంయుక్తంగా విచారణ చేపట్టాలి**

ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్నటువంటి ఈ దందాకు సహకరిస్తున్న ప్రభుత్వ రెగ్యులర్ మరి కాంట్రాక్టు ఉద్యోగుల మీద చర్యలు విచారణ చేపట్టి డిసిహెచ్ఎస్ గారు వారు ఎంత స్థాయిలో ఉన్న వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వేరే ఆసుపత్రిలో ప్రైవేట్ రక్త పరీక్షల కేంద్రం వారు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ వారు ఏ విధంగా వారు పుస్తకాలను అమర్చారో అలాగే ప్రైవేట్ మెడికల్ వారు మరియు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఏర్పరచుకున్న ఒప్పందం ఏంటి అనేది విచారణ చేసి అటువంటి ప్రైవేట్ మెడికల్ వ్యవస్థ మీద కూడా చర్యలు చేపట్టాలి.ఇద్దరు అధికారులు కలిసి ఉచిత వైద్యం తో పాటు ఉచిత పరీక్షలు స్కానింగ్ ప్రజలకు అందించాలని కోరుకుంటున్నాం.

# ఐసిడిఎస్ సి డిపి ఓ నిర్మల ఆధ్వర్యంలో రహమత్ నగర్ లోని అంగన్వాడి పాఠశాల లో బాలల దినోత్సవం..

**అక్షర కలం నల్లగొండ**



బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని శిశు విక్రయాలు, బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని అన్నారు. ఇటువంటి సంఘటనల వల్ల ఆడపిల్లలపై వివక్షత ఏర్పడుతుందని ఆడపిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. వాటిని ఆపాలంటే విద్యార్థులకు విద్యార్థి దశలోనే అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ఆడపిల్లల అమ్మడం శిశు విక్రయాలపై బాల్య వివాహాలపై ప్రతి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, విద్యార్థులకు తెలియజేశారు. ఏ ప్రాంతంలోనైనా శిశు విక్రయాలు కానీ అక్రమంగా దత్తత తీసుకున్న వారికి మూడు నుంచి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని ఆడపిల్లలకు ఆపద వస్తే చైల్డ్ హెల్ప్ హెల్ప్ లైన్ నెంబర్ 10 98 సంప్రదించాలని అన్నారు. మహిళ బాలల రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జయమ్మ, టీచర్లు జ్యోతి, పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ స్కూల్లో క్రీడా పోటీలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పాఠశాలల్లో క్రీడల పోటీలు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ చైర్పర్సన్ నిష్ఠశర్మ అన్నారు. శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించిన క్రీడా పోటీలను స్కూల్ చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.....ఈ పోటీలు విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడానికి, శిక్షణ ఇవ్వడానికి మరియు వివిధ స్థాయిలలో (జోనల్, జిల్లా, రాష్ట్ర) వారికి అవకాశం కల్పించడానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు



# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాల పంట...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**జనవరి -2026 లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్ నిర్వహించాలి**

**కేంద్ర ప్రభుత్వం దిగుమతి విధానాలతో రైతులకు నష్టం**

**కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాల పంట పండుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 6 మండలాలు, కొత్తగూడెం జిల్లాలో 4 మండలాల పరిధిలో విస్తృతంగా ఆయిల్ పామ్ పంట సాగు అవుతున్నందున గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, ఎట్టి పరిస్థితుల్లో జనవరి 2026 లో ట్రయల్ రన్ జరిగేలా చూడాలని అన్నారు. ఏర్పాటు పనులు 2 షిఫ్టులలో జరగాలని మంత్రి ఆదేశించారు.ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వల్ల ప్రత్యక్షంగా 200, పరోక్షంగా 700 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. గోద్రెజ్ కంపెనీ రిఫైనింగ్ ఫ్యాక్టరీ కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. గోద్రెజ్ కంపెనీ తో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు కూడా సీఎం రేవంత్ రెడ్డి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని, దానికి సంబంధించిన భూమి త్వరలోనే అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారతదేశం ఇప్పటికే 97 శాతం పైగా ఆయిల్ ఇతర దేశాల నుంచి దిగుబడి చేసుకుంటుందని అన్నారు. రైతులు ఎటువంటి సంకోచం లేకుండా ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి విధానాలతో రైతులకు నష్టం జరుగుతున్నదని, ఆయిల్ పామ్ పంటకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించాలని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో దేశంలోనే అత్యధికంగా ఆయిల్ పామ్ రాష్ట్రంలో సాగు అవుతుందని అన్నారు. సిద్దిపేటలో 125 టన్నుల సామర్థ్యంతో ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి, వినియోగంలో ఉందని తెలిపారు.పెద్దపల్లిలో తిరుమల ఆయిల్ కంపెనీ నిర్మించే ఫ్యాక్టరీ జనవరి 2026, వనపర్తి లో నిర్మాణం జరిగే ఫ్యాక్టరీ ఫిబ్రవరి 2026, సత్తుపల్లి లో ఆయిల్ ఫెడ్ నిర్మిస్తున్న ఫ్యాక్టరీ జూన్ 2026 నాటికి సిద్ధం అవుతాయని, రాబోయే సంవత్సరంలో దాదాపు 7 ఆయిల్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు ప్రారంభం అవుతాయని అన్నారు. రాష్ట్రంలో 14 ప్రయివేటు, 7 ఆయిల్ ఫెడ్ ద్వారా ఫ్యాక్టరీలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 2 లక్షల 75 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉందని, వచ్చే సంవత్సరం మరో 3 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం జరగాలని అన్నారు. 3 సంవత్సరాల క్రితం పంట వేసిన రైతులకు నేడు పంట దిగుబడి ప్రారంభమైందని, దీనిని పరిశీలించి ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట వైపు దృష్టి సారించాలని అన్నారు. గిరిజన ప్రాంతాలలో సోలార్ సిస్టం తో ఆయిల్ పామ్ పంట వేసుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు.అన్నింటికంటే చవక, అన్నింటికంటే ఆరోగ్యవంతమైంది పామాయిల్ అని, ఇతర పంటల కంటే ఆదాయం ఎక్కువని మంత్రి అన్నారు. ఆకాలవర్షాలు, రాళ్ళవానలు, చీడపీడల వల్ల ఇబ్బందులు రావని, కోతులు, అడవి పందుల భయం ఉండదని, మందులు, సాగు ఖర్చు తక్కువని తెలిపారు. స్థానిక నేతలు, అధికారులు రైతుల్లో అవగాహన కల్పించి, సాగుకు మళ్లేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉంది..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14:**



రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2047 రైసింగ్ తెలంగాణ విజన్ లో పిల్లల పాత్ర అత్యంత కీలకమైనదని, రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. 0-18 సంవత్సరాల వయసు ఉన్న వారందరూ పిల్లలుగా పరిగణించబడతారని, పిల్లలకు రాజ్యాంగం చట్టపరమైన హక్కులను కల్పించిందని, వీటిపై బాలలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాలికలు తమ ప్రతి హక్కును తెలుసుకోవాలని, దాడులు, వేధింపులను నిర్మూలించేందుకు సమాజం కట్టుబడి ఉండాలని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా, ధైర్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తుందని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా మా రోజు - మా హక్కు నినాదంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పిల్లల హక్కులపై అవగాహన పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టి చైతన్య పరచడం జరుగుతుందని, ఆ దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా సంతకాల సేకరణ చేపట్టి, బాలల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ కట్ చేసి బాలలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక చర్యలు..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14:**





గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం పెద్దంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని కొలాంగూడ గ్రామంలో మండల ప్రభుత్వ ఉద్యోగులచే సేకరించిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై, గిరిజన కుటుంబాలకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం చలి తీవ్రత మరింత అధికంగా ఉన్నందున చలి ప్రభావిత ప్రాంతాలలో ప్రజల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హాజీపూర్ మండలం ప్రభుత్వ ఉద్యోగులు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తెలిపారు. గ్రామంలోని 40 కుటుంబాల వారికి దుప్పట్లు అందజేయడం జరిగిందని, చలి తీవ్రత అధికంగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో పివిటిజి లకు 200కు పైగా ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇంటి స్థలం కలిగి ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని, లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. గిరిజన పిల్లలు చదువుకునేందుకు పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో అంతర్గత రహదారులు, త్రాగునీటి సమస్య లేకుండా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీ ఇచ్చిన జూబ్లీహిల్స్ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేత" చల్లా కృష్ణ"

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో దానవాయిగూడెం 59వ డివిజన్ కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ " జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిపించినందుకు జూబ్లీహిల్స్ ప్రజలందరికీ ధన్యవాదాలు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు గడిచిన కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆశీర్వదించి రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజలకు సేవ చేసే విధంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టే విధంగా కాంగ్రెస్ పార్టీకి ఇదొక మలుపుగా అనుకొని రాబోయే రోజుల్లో తప్పకుండా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎలక్షన్లో కూడా ఈ విధంగానే అన్ని స్థానాల్లో కాంగ్రెస్ కైవసం చేసుకుని తెలంగాణలో అభివృద్ధిలో ముందంజలో ఉంచే విధంగా చేస్తాము అని "చల్లా కృష్ణ" అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# 18న నాయి బ్రాహ్మణుల వనమహోత్సవం

- నాయి బ్రాహ్మణ కుల బంధువులారా.. వేలాదిగా తరలిరండి
- నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి
- ఆత్మీయత, అనురాగాలకు వేదికగా నాయి బ్రాహ్మణల కార్తీకమాస వనసమారాధన
- ఆధ్యాత్మిక, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా కుటుంబ సమేతంగా తరలిరావాలి
- ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: ఆత్మీయత, అనురాగాలకు వేదికగా ఈనెల 18న మంగళవారం ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులో గల చెరుకూరి వారి మామిడితోటలో నాయి బ్రాహ్మణుల కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి






విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు నాయి, మాజి మార్కెట్ వైస్ చైర్మన్ కొలిపాక బాబురావు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా నవంబర్ 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒక దగ్గరకు రావడం గొప్ప ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి అన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదిక అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ వనమహోత్సవంలో పిల్లలు, మహిళలు, యువత పాటలు, ఆటలు, కేరింతలతో మంగళవారం సరదాగా గడిచిపోయి వచ్చే ఐదు వేల మంది నాయి బ్రాహ్మణులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి ఒక్కరూ ఇది నా కుటుంబ వనమహోత్సవం అనుకొని ప్రతి ఒక్కరిని తరలించేందుకు, మన బలం, మన ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు జిడుగు వెంకటరామకృష్ణ, జిల్లా నాయకులు నంద్యాల నరసింహారావు, రావులపాటి శ్రీనివాస్, సంఘం గౌరవ సలహాదారులు సూత్రాల శ్రీనివాసరావు నాయి, దోమకొండ నాగేశ్వరరావు నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు తుపాకుల కృష్ణ నాయి, శ్రీరాముల సైదులు నాయి, శ్రీపతి రామనాథం నాయి, కొలిపాక రాఘవేంద్రరావు నాయి, సహాయ కార్యదర్శి సురభి సందీప్ నాయి, కోశాధికారి అద్దంకి పాపారావు నాయి, ప్రచార కార్యదర్శి చిట్యాల సైదాబాబు నాయి, స్టీరింగ్ కమిటీ సభ్యులు గరిడేపల్లి నవీన్ నాయి, సభ్యులు మాదారపు భిక్షం నాయి తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలల దినోత్సవం





**సూర్యాపేట అక్షర కలం**

ఈ కార్యక్రమం జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీ బి. రవికుమార్ గారి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ జడ్జి శ్రీమతి పర్వీన్ కౌసర్ గారు హాజరై పిల్లల హక్కులు, విద్య ప్రాముఖ్యత మరియు బాలల భవిష్యత్తు నిర్మాణంలో సమాజం బాధ్యతలపై విలువైన సూచనలు ఇచ్చారు.జిల్లా సంక్షేమ అధికారి కే. నరసింహారావు గారు సమాజంలో పిల్లల సంరక్షణ ఇది చాలా సున్నితమైన విషయమని.. దీనిని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తీసుకొని పిల్లల సంరక్షణకు అందరూ తమ వంతు కృషి చేయాలని చెప్పినారు.సి.డబ్ల్యూ.సి చైర్మన్ శ్రీ బి.ఆర్. రమణ రావు గారు పిల్లల రక్షణ, చట్టాల, ప్రభుత్వ సేవలు, వాటి ఉపయోగం గురించి చెప్పారు.సిడిపిఓలు శ్రీమతి సుబ్బలక్ష్మి మరియు శ్రీవాణి పిల్లల చదువు, సంరక్షణ, ప్రస్తుతకాలంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు వాటి పరిష్కారాలపై సూచనలు అందించారు.జిల్లా వైద్యాధికారి నుండి ప్రోగ్రాం ఆఫీసర్ %సతీ%.అర్షిత గారు పిల్లల ఆరోగ్యం, పోషణ, సంరక్షణ, అలాగే బాలలపై జరుగుతున్న నేరాలను నిరోధించడానికి అమలులో ఉన్న చట్టాల గురించి వివరించారు.అసిస్టెంట్ కమిషనర్ లేబర్ అరుణ పిల్లల చదువు మరియు వారి శ్రద్ధ మరియు వారి ఆలోచన అనేది చాలా ముఖ్యమని పాఠశాల పిల్లలు చాలా మంచిగా ఉన్నారని మీరందరూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని చెప్పినారు.జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికుమార్ మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా జిల్లాలో పిల్లల కోసం వున్న సేవలు, వారి సంరక్షణ చట్టాలు శిక్షలు, ఈరోజు బాల్యంలో పిల్లల సమస్యలు వాటి పరిష్కారాలు అంశాలపై పూర్తిగా పిల్లలకి పూర్తి అవగాహన కల్పించడం జరిగిందికార్యక్రమంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ పర్వీన్ కౌసర్ మరియు గౌరవ అతిథుల చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మెంబర్ మోహన్ రావు, అసిస్టెంట్ ఆఫ్ కమిషనర్ లేబర్ అరుణ, సిడిపిఓలు సుబ్బలక్ష్మి ,శ్రీవాణి, శ్రీజ పారిజాత,జిల్లా బాలల పరిరక్షణ రవికుమార్, షీ టీమ్ ఎస్ఐ నలిని, సఖి సెంటర్ అడ్మిన్ హేమలత, హబ్ కోఆర్డినేటర్ చైతన్య, భరోసా సెంట్రీ ఇన్చార్జ్ డి.సి.పి.యు, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి సెంటర్ సిబ్బంది, ప్రజా పరిషత్ పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు,, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులు

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి నవంబర్: 14.)**



నారాయణపేట జిల్లా : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఇంచార్జ్ ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యములో సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ .చంద్రశేఖర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ అధికారులు సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తూ, అడిగిన సమాచారాని కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి దాకా ఆర్టీఐ బోర్డు లు సెక్షన్ 5(2),5(3) ప్రకారం సమాచార హక్కు చట్టం-2005 బోర్డులు నిర్వహించాలి కానీ నిర్వహించడం లేదు. అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జ్ గణేష్ ,మద్దూరు మండల అధ్యక్షులు పి. వెంకటయ్య ,మురళి ,రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ టీజేఎస్ ఇన్‌చార్జ్ హనుమంతుగౌడ్‌ను అభినందించిన కోదండరామ్:

**హైదరాబాద్: నవంబర్ 14, ( అక్షర కలం న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిన సందర్భంగా టీజేఎస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు జరిగాయి. మిఠాయిలు పంచుకుంటు ఒకరికొకరు ఆనందాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొఫెసర్ కోదండ రామ్ హజరైనారు. ఈ సందర్భంగా ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గం టీజేఎస్ ఇన్‌చార్జ్ గడ్డం హనుమంతుగౌడ్ ను అభినందించారు. అదే విధంగా టీజేఎస్ పార్టీ రాష్ట్ర నాయకులకు, నగర నాయకులకు, పార్టీ శ్రేణులందరికి సభాముఖంగా అభినందించారు. నవీన్ యాదవ్ విజయానికి జూబ్లీహిల్స్ లో ప్రచారం చేసిన ప్రతి ఒక్కరికి అభినందిస్తూ, గెలుపొందిన నవీన్ యాదవ్ కి




కూడా కోదండ రామ్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రేటర్ నగర అధ్యక్షుడు ఎం నరసయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్, నిజ్జన రమేశ్ ముదిరాజ్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ, పటాన్ చెరువు నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమంతు రెడ్డి, బట్టల రాంచందర్, అఫ్జల్ భాయ్, నగర లీగల్ సెల్ ఇన్‌చార్జ్ ఇస్మాయిల్, రసూల్, పాషా భాయ్, మాణిక్యం, జహూర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మధుమేహం దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు.. డా,, మధువరన్

**అక్షర కలం/ భద్రాచలం**

ఈ రోజు భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం ప్రపంచ మధుమేహం వ్యాధి దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు నర్సాపురం ప్రభుత్వ పీహెచ్సీ హాస్పిటల్ నందు హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా (ఎన్జీవో) డయాబెటిస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా: మధువరన్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ మధుమేహం (డయాబెటిస్) భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇది చిన్న పెద్ద తేడా లేకుండా మన శరీరంలో ఉత్పత్తి కాబడే ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోయినా లేదా ఉత్పత్తి కాబడిన ఇన్సులిన్ సరిగాపనిచేయకపోయినా అసలు మన శరీరంలో ఇన్సులిన్ పూర్తిస్థాయిలో ఉత్పత్తి కాకపోయినా ఈ డయాబెటిస్ వ్యాధి అనేది మనకు సంక్రమిస్తుంది, ఇది ముఖ్యంగా రెండు రకాలుగా ఉంటుందని టైప్ వన్ చిన్న పిల్లలకు అంటే ఇరవై ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు టైపు టు ఆపై పడిన వయసు వారికి మరియు గర్భిణీ స్త్రీలకు కూడా ఈ డయాబెటిస్ వ్యాధి ఈ ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవడం వలన సంక్రమిస్తుందని, ఈ వ్యాధి లక్షణాలు అత్యధికంగా మూత్రం రావడం, విపరీతంగా ఆకలి వేయడం, ఎక్కువ దాహం




వేయడం, చిన్నచిన్నగాయాలుకూడామానకపోవడం, కంటి చూపు తగ్గడం లాంటివి ఇందులో ఎటువంటి లక్షణాలున్న పూర్తిస్థాయిలోపరీక్షలుచేయించుకుని ముందుగానే అప్రమత్తమే దీనికి తగిన ఆహార అలవాట్లను, వ్యాయామాన్ని చేసినట్లయితే ఈ వ్యాధిని కొంతవరకు పూర్తిస్థాయిలో అరికట్టవచ్చని గ్రామస్తులకు ఈ అవగాహనకార్యక్రమంలోతెలియజేశారు, హ్యాండ్స్ ఇన్ హాండ్స్ (ఎన్జీవో) ఐటీసీ మిషన్ బంగారు భవిషత్ ( ఐ టి సి మిషన్ సునెహ్రకల్ ) సహకారం తో ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు గ్రామస్తులకు ఇటువంటి దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించి వారిని చైతన్య పరిచే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అనేది సంతోషకరమని, ఇకముందు కూడా ప్రజలలో దీర్ఘకాలిక వ్యాధుల పట్ల ఉన్న అపోహాలను తొలగించి వాటి నియంత్రణకు అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరచడానికి ఇటువంటి అనేక కార్యక్రమాలు చేపట్టాలని హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా (ఎన్జీవో) కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, అంతేకాక ఈ ఎన్జీవో ద్వారా నర్సాపురం ప్రభుత్వ హాస్పిటల్ ను అభివృద్ధి



చేస్తున్నారని, ప్రజలకు గ్రామస్తులకు అత్యవసరమైన పబ్లిక్ టాయిలెట్ కట్టిస్తున్నారని మరియు హాస్పిటల్ కి కావలసిన మెడికల్ పరికరాలు అందించనున్నారని వారికి మా అందరి తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో లో ముఖ్య అతిథులు డా. సుభాష్ (మెడికల్ ఆఫీసర్), హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా (ఎన్జీవో) నుండి సునీల్ (ప్రాజెక్ట్ మేనేజర్), ఎన్ సి డి కన్సల్టెంట్ డబ్ల్యూహెచ్ఓ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్),నుండి బీ శ్రీకాంత్, వి. హరి కిషన్,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## భద్రాచలం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు...



**అక్షర కలం /భద్రాచలం**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనమైన విజయం పట్ల టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక తాత గుడి సెంటర్ నందు టపాసులు కాల్చి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం పట్ల టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటం హర్షించదగ్గ విషయమని, ఈ విజయం ప్రజా విజయమని, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడిన ఈరోజు జూబ్లీహిల్స్ ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడ్డారని,ఇరవై ఐదు వేల మెజారిటీ ఇచ్చి నవీన్ యాదవ్ గారిని జూబ్లీహిల్స్ ప్రజలు దీవించారని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే గెలుపు పునరావృతం అవుతుందని ఆయన మాట్లాడారు. ఈ గెలుపు సంబరాలలో... భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డిపట్ల సత్య లింగం, రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి , ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ , మైనార్టీ నాయకులు మహమ్మద్ జిందా, సేవాదళ్ మండలాధ్యక్షులు అశోక్ , అర్జీ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, ఐఎన్టియుసి నాయకులు మాగాపు రాజు, రాగం సుధాకర్, గౌతమ్,సాయిబాబా, సునీల్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి నెహ్రూ చేసిన సేవలు మరువలేనిది

**అక్షర కలం : చిట్యాల ( నవంబర్ 14 )**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గ్రీన్ లో పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు వివిధ వేషాధారణలో అందించారు అనంతరం జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవల గుర్తు చేసుకుంటూ ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం అని అభం శుభం తెలియని ఆ పసి మనసులు ఉన్న పిల్లలు అంటే భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు



ఎంతో ఇష్టపడే వారిని, అందుచేత ఆయన పుట్టిన రోజునే ఏటా బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం అని తెలియజేశారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశాడని, భారతదేశాన్ని గణతంత్ర రాజ్యాంగ రచనలు నెహ్రూ కీలక పాత్ర పోషించాడు అని అన్నారు. అంతేకాకుండా భారత మొదటి ప్రధానిగా భారతదేశ వివిధ రంగాలలో అభివృద్ధి చేశాడని, అందుకే ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయులు, రాము, రమేష్, లింగయ్య, ఫరీద్, శేఖర్, సురేష్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించాలి

దండెంపల్లి సత్తయ్య..29న కార్మిక ప్రదర్శన




అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీ కార్మికుల సంక్షేమానికి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలి యూనియన్ జనరల్ బాడీ సమావేశం దొడ్డి కొమరయ్య భవన్లో, ఎస్ ఎల్ బి సి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మార్కెట్ అమాలి యూనియన్ జనరల్ బాడీ సమావేశాలు జరిగినవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల సరుకుల ఎగుమతి దిగుమతిలో కీలక పాత్ర పోషించే హమాలీ కార్మికుల శ్రమను పాలకులే దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల లో పనిచేస్తున్న హమాలీలను ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అసంఘటిత రంగంలో పనిచేసే అమాలీలకు ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా కల్పిస్తూ 50 సంవత్సరాల నుండి అమాలీలకు నెలకు 9000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్రం ఈ శ్రమ్ కార్డులు ఇచ్చి విధి విధానాలపై అవగాహన కల్పించచక పోవడం వలన ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. హమాలీ కార్మికుల సమస్యల సాధనకై కార్మికులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 29, 30 తేదీల్లో సిఐటియు నల్గొండ జిల్లా 13వ మహాసభలు జిల్లా కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా 29న పట్టణంలో నిర్వహించి కార్మిక ప్రదర్శనలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వేరువేరుగా జరిగిన ఈ రెండు సమావేశాలలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలి యూనియన్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, మార్కెట్ అమలు యూనియన్ అధ్యక్షులు రుద్రాక్ష శ్రీకాంత్, యాదగిరి రెడ్డి, రామచంద్రం, మాధవ్, పరమేష్, శంకర్, కృష్ణయ్య, చంద్రశేఖర్, నాగమ్మ, లక్ష్మి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జలాశయాల గణన కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

## 1986 నుండి 6 సార్లు గణన

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



నీటి భద్రతను మెరుగుపరిచి, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి సహకరించే 7 వ చిన్న తరహా నీటి వనరుల గణన అలాగే 2 వ జలాశయాల గణన కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో 7 వ చిన్న తరహా సాగునీటి వనరుల గణన మరియు 2 వ జలాశయాల గణన కార్యక్రమం పై ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న మైనర్ ఇరిగేషన్ వనరులు, కుంటలు, ఆనకట్టలు, అలాగే ఉపరితల నీటి పథకాలను గుర్తించి వాటి ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడంతో పాటు, వాటి నీటి భద్రతను మెరుగు పరచడానికి వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి చేయాల్సిన నీటి వనరుల పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించేందుకు, అలాగే జాతీయస్థాయిలో డేటా బేస్ ను అభివృద్ధి చేసే నిమిత్తం నీటి వనరుల గణన చేపట్టడం జరుగుతున్నదని ఆమె వివరించారు. ఇప్పటివరకు 1986 నుండి 6 సార్లు ఈ గణన చేయడం జరిగిందని, 2025 26 సంవత్సరానికి సంబంధించి 7 వ గణన చేయాల్సి ఉందని చెప్పారు. ఇందుకుగాను నల్గొండ జిల్లాలో ఉన్న చిన్నతరహా నీటిపారుదల పథకాలు, తుంపర్ల సేద్యం, బిందు సేద్యం, ఉపరితల జల పథకాలు, మధ్యతరహా గొట్టపు బావులు, ఉపరితల నీటి షెడ్యూల్ పథకాలను, నిలువ నీటి పథకాలను, చెరువులు, ఇతర పథకాలను లెక్కించడంతోపాటు, రెండవ జలాశయాల గణన లో భాగంగా జలాశయాలను గణన చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. దీని ద్వారా ప్రస్తుతం మైనర్ ఇరిగేషన్ వనరుల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవడానికి ఈ గణన ఉపయోగపడుతుందని, అంతేకాక ఓనరులను పునరుద్ధరించడానికి ఉపయోగపడుతుందని, అందువల్ల వనరుల పునరుద్ధరణ, రైతులకు నీటి భద్రతతో పాటు, నీటి వాడకం సామర్థ్యం పెరిగితే వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని గణన కార్యక్రమాన్ని పూర్తి అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఇన్చార్జి సిపిఓ, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఎలక్ట్రిసిటీ అధికారులు, భూగర్భ జల శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# జూబ్లీహిల్స్, కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు.

- మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న.
- పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్.





(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి: నవంబర్ ,14)



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా మరికల్ మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న, పట్టణ అధ్యక్షులు, హరీష్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించి అనంతరం ఇందిరా గాంధీ కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా బాన సంచాలన కాల్చి, స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న, హరీష్ కుమార్లు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ విజయం సాధించడం నవీన్ యాదవ్ చరిత్ర తిరగరాసారన్నారు. ఇంతటి ఘనవిజయం అందించిన జూబ్లీ హిల్స్ ఓటర్లకు మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు గుర్తించి కాంగ్రెస్ కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలను ఒకటి, ఒకటిగా నెరవేరుస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని తప్పుడు ప్రచారాలకు ప్రజలు తలవంచరని గుర్తు చేశారు. ఇది ప్రజల యొక్క తీర్పు అని ఆయన అన్నారు. రాబోయే స్థానిక జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బెలగొంది వీరన్న, పట్టణ అధ్యక్షులు, హరీష్ కుమార్, యూత్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, లంబాడి రాములు, నాగరాజు, రామకృష్ణారెడ్డి, పోలమోని రామకృష్ణ,రాఘవేందర్, పెంట మీది రాఘవేందర్, చెన్నయ్య, గోవర్ధన్, పెంట మీది సత్తన్న, జంగిడి రవి, మంగలి రఘు, మాజీ ఎంపిటిసి సీమ గోపాల్, సీమ కమల్, చింతలయ్య, గాజుల మహమ్మద్, బొంత మొగిలి, మంజూరు అహ్మద్, అల్లా బకాష్, రామ్ రెడ్డి, అంజిరెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ డే సందర్భంగా రిషి హై స్కూల్ సేవా కార్యక్రమాలు

(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్ 14.)



మరికల్: చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని రిషి హై స్కూల్ విద్యార్థులు సంచార జాతుల పేద కుటుంబాల పిల్లలకు ఒక పూట భోజన వసతి అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు సేవ చేసే అవకాశాన్ని పొందినందుకు ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. మనసుతో పంచుకున్న ప్రతి పని సమాజానికి వెలుగు చూపుతుందని పిల్లలు ఈ రోజున అర్థం చేసుకున్నారు. పేద పిల్లలతో కలిసి గడిపిన సమయం వారికి మరపురానందమైన అనుభూతిని కలిగించిందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక సేవ భావన, సానుభూతి, పరస్పర ప్రేమ మరింత పెరిగింది. సేవల్లో పాల్గొన్న విద్యార్థులకు స్కూల్ మేనేజ్‌మెంట్ మరియు అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలు.. "దేశ ప్రగతికి మూలాలు"

## జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్

### ప్రాజెక్టు శుద్ధి కార్యక్రమం ప్రారంభం

### పాఠశాల, కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు






అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నేటి బాలలే, దేశ ప్రగతికి మూలాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని సెయింట్ ఆల్ఫాన్ సెస్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై బాలులకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. అభివృద్ధి లో పరుగులు పెడుతున్న నేటి కంప్యూటర్ యుగంలో పోటీ పడవలసిన వయసులోనే మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం ఆరోగ్యంపై ప్రభావితం, సామాజిక అసమానత, ఆర్థికంగా, భవిష్యత్ పై పడే ప్రభావాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తూ పిల్లలకు అవగాహన కల్పించారు. బాల్యం ఎంతో అందమైనదని ఈ పరిస్థితుల్లో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రమ శిక్షణ తో చదువుపై దృష్టి సారించాలని తెలుపారు. తల్లితండ్రులు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తమ పిల్లల యొక్క భవిష్యత్తు కార్యాచరణ పై దృష్టి సారించి వారి జీవితాల్లో వెలుగులు పొందే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా అవసరం ఉన్నదని అన్నారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ పేరుతో అనేకమంది మాదకద్రవ్యాలకు అలవాటు పడిన యువకులను వారిలో పరివర్తన్ కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా ప్రాజెక్టు శుద్ధి అనే నూతన కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టు శుద్ధి కార్యక్రమం ద్వారా బాలల దినోత్సవ రోజు నుండి మా పోలీస్ సిబ్బంది, పాఠశాల, కళాశాలలను సందర్శిస్తూ, విద్యార్థులకు మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలుగు అనర్థాల పై అవగాహన కల్పించడం జరుగుతుందని, తద్వారా సమాజంలో మెరుగైన యువతను తీర్చిదిద్దే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి కె. శివరాం రెడ్డి, యస్బి సి.ఐ రాము,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై లచ్చి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం...

అక్షర కలం నల్లగొండ

చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో శుక్రవారం రాచకొండ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో శాస్త్రీయ జానపద నృత్యాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత విద్వాన్సులు ఎం పురుషోత్తమాచార్యులు, సంస్థ వ్యవస్థాపకుడు కల్లూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో



దాగి ఉన్న కళలను వెలికి తీసేందుకు సంగీతం సాహిత్యం కళ వెలికి తీసేందుకు సంగీతం సాహిత్యం కళలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక రంగాలలో రాణిస్తే అన్ని రంగాలలో రాణించవచ్చని అన్నారు. ప్రతి సంవత్సరము కళా సంస్థ తరఫున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులను వెల్లోడి మహిళా సమాజ్ నాయకురాలు చిలువేరు చంద్రావతి, డాక్టర్ సుచరిత, విజయలక్ష్మి, దీపిక లు విద్యార్థులను ఘనంగా సత్కరించి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గ్రామ ప్రజలతో ముఖాముఖి: మక్తల్ సీఐ రామ్ లాల్

...పెద్ద జట్రం గ్రామాన్ని సందర్శించిన పోలీసు అధికారులు.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 14.)

ఉట్కూర్: నారాయణపేట జిల్లాలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు గ్రామలలో శాంతి%-%భద్రతల పరిస్థితులను సమీక్షించడం, రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కల్పించడం, మత్తు పదార్థాల నివారణ లక్ష్యంగా మక్తల్ సీఐ రామ్ లాల్ , ఉట్కూరు ఎస్ఐ రమేష్ శుక్రవారం ఉట్కూరు మండలంలోని పెద్దజట్రం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ప్రజలతో ఇంటరాక్ట్ అవుతూ వారి స్థితిగతులు, స్థానిక సమస్యలు, భద్రతా అంశాలు తెలుసుకున్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలాంటి వివాదాలు, అక్రమాలు, బెదిరింపులు, చర్యలు గమనించిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామాలలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రజలంతా కలిసి మెలిసి సోదరా భావంతో మెలగాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎవరికైనా ఒత్తిడి, బెదిరింపులు, ప్రలోభాలు ఎదురైతే వెంటనే పోలీస్ శాఖను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. గ్రామంలో సామరస్య వాతావరణం, పరస్పర గౌరవం, చట్టపరమైన అవగాహనపై సూచనలు చేశారు. గ్రామ ప్రజల సమస్యలుంటే పై అధికారులతో చర్చించి పరిష్కరించడం జరుగుతది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# జెండా ఆవిష్కరించిన డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు..





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు, బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా బ్యాంకు ఉద్యోగులు అందరూ సహకార బలోపేతం కు మరియు బ్యాంకు అభివృద్ధి కి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం నందు కాకతీయ సహకార శిక్షణ కేంద్రం.. వరంగల్ వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య ఖమ్మం జిల్లా కేంద్ర సహకార అధికారి గంగాధర్ ,బ్యాంకు సీఈఓ వెంకట ఆదిత్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం బాట పట్టిన తుమ్మల నాగేశ్వరరావు

**రఘునాథపాలెం మండలం రజబ్ అలీ నగర్ లో పొలాలు సందర్శించిన మంత్రి తుమ్మల**

**పామాయిల్ సాగు చేయాలని రైతులకు సూచన**





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పత్తి మొక్కజొన్న సాగుకు బదులు పామాయిల్ సాగుతో రైతులకు లాభాలు వస్తాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి రఘునాథపాలెం మండలంలో శుక్రవారం పర్యటన సందర్భంగా మార్గమధ్యలో రజబ్ అలీ నగర్ గ్రామం లోని పొలాలను సందర్శించారు. బాణోత్ వీరన్న- విజయ లకు చెందిన పొలం వద్దకు వెళ్లి, ఏ పంట వేస్తున్నది, గతంలో ఎంత దిగుబడి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. పత్తి, మొక్కజొన్నల పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి రైతులకు వివరించారు. మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు పొలం వద్ద ఆగి పామాయిల్ సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలం లాభాలు ఉంటాయని వివరించారు. మొక్కలు, డ్రిప్ పరికరాలు, ఎరువులు సబ్సిడీ సాయం అందిస్తామని పామాయిల్ సాగు తో రైతులకు మహర్దశ పడుతుందని మంత్రి వెల్లడించారు. ఆకాలవర్షాలు, రాళ్ళవానలు, చీడపీడలు, కోతులు, అడవి పందులతో ఇబ్బందులు ఉండవని, మందులు, ఖర్చులు తక్కువని అన్నారు. మంచి డిమాండ్ ఉందని, పండిన పంట మార్కెటింగ్ కి ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. గ్రామాల్లో నేతలు, ఉద్యాన శాఖ అధికారులు పామాయిల్ సాగు ప్రోత్సహించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని కి మాతృవియోగం





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ నాయకుడు, 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల భర్త మిక్కిలినేని నరేంద్రబాబు మాతృమూర్తి మిక్కిలినేని ప్రమీలారాణి(71) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భౌతిక కాయాన్ని ఖమ్మంలోని వీడిఓస్ కాలనీలో ఉన్న మిక్కిలినేని స్వగృహం వద్ద ఉంచగా ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, జిల్లా కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేంద్రబాబును పరామర్శించి ఓదార్చరు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్, ఖమ్మం, పాలేరు డివిజన్ కార్యదర్శిలు వై విక్రమ్, రమేష్, రఘునాథపాలెం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు షేక్ మీరా, ఎంఎ జబ్బార్, సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్, పాకాలపాటి శేషగిరి, వడ్డెబోయిన నరసింహారావు, చోటేబాబా, కిలారి బాబ్జి, వివిసి సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, బీఆర్ఎస్ నాయకుడు బత్తుల మురళి, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుంటుపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి, సీఐలు భాను ప్రకాష్, కరుణాకర్, బాలకృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త ధనాల ప్రసాద్ చౌదరి, కురువెల్ల ప్రవీణ్, గొడవర్తి శ్రీనివాస్, ప్రముఖ వైద్యులు మోపర్తి సుమంత్, కూరపాటి ప్రదీప్ కుమార్, గుమ్మడి రాఘవేంద్ర, తదితరులు నివాళి అర్పించారు.

# ఆధునిక పరిజ్ఞానంలో కుంకుమపువ్వు సాగుతో అధిక ఆదాయాలు

**నాబార్డ్ డీడియం మనోహర్ రెడ్డి**

**కుంకుమపువ్వు సాగుపై నాబార్డ్, ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం**

**ఏరోపోనిక్ పద్ధతిలో కుంకుమపువ్వు సాగు**






**మోజర్ల అక్షర కలం**

సంప్రదాయ విధానానికి బదులుగా ఆధునిక పరిజ్ఞానంతో, ప్రత్యామ్నాయ పద్ధతులతో జాగ్రత్తగా చేస్తే కుంకుమపువ్వు సాగు తో లాభాలు ఉన్నాయని నాబార్డ్ మహబూబ్నగర్ క్లస్టర్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ పి.మనోహర్ రెడ్డి అన్నారు. నాబార్డ్ ఆర్థిక సాయంతో వనపర్తి జిల్లాలోని మోజెర్ల ఉద్యాన కళాశాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఏరోపోనిక్ పద్ధతిలో కుంకుమపువ్వు సాగు పై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న గ్రామీణ యువత, అలాగే ఆసక్తి ఉన్న యువ రైతులు కుంకుమపువ్వు సాగు చేపట్టి లాభాలు పొందవచ్చు అని పిలుపునిచ్చారు. రైతులకు అదనపు ఆదాయం పొందడానికి కుంకుమపువ్వు సాగు ఒక అవకాశంగా ఉందని మనోహర్ రెడ్డి తెలిపారు. కుంకుమపువ్వు ప్రాజెక్టు ప్రధాన పరిశోధకులు ప్రొఫెసర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ...... కాశ్మీర్ వాతావరణాన్ని కృత్రిమంగా సృష్టించి, కుంకుమ పువ్వును ఎలా పెంచాలో విద్యార్థులు, రైతులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఏరోపోనిక్ పద్ధతిలో కుంకుమపువ్వు దిగుబడి, నాణ్యత పెంచేందుకు మరిన్ని పరిశోధనలు జరుపుతున్నట్టు తెలిపారు. ఆసక్తి ఉన్న అందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వడానికి, కుంకుమపువ్వు సాగులో మెలకువలు నేర్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మేలైన పద్ధతులు, ఖర్చు తగ్గించే పద్ధతి తోపాటు తెలంగాణ ప్రాంతంలో సాగు చేసేందుకు అవసరమైన మెలకువలను శిక్షణార్థులకు ప్రొఫెసర్ సైదయ్య తెలిపారు. డాక్టర్ డాక్టర్ షహనాజ్, అసోసియేట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ కుంకుమపువ్వు సాగులో తీసుకోవలసిన మెలకువలు మరియు పరికరాల పనితీరు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. 50 మంది అభ్యర్థులు శిక్షణకు హాజరయ్యారు . ఈ సందర్భంగా శిక్షణార్థులందరికీ ప్రయోగశాలలో వివిధ ఎక్యుప్మెంట్ల పనితీరు, ఉష్ణోగ్రత, గాలిలో తేమ, కార్బన్ డయాక్సైడ్, కుంకుమపువ్వు గడ్డల వినియోగించడంలో మెలకువలను శిక్షణార్థులకు వివరించారు.

# ర్యాగింగ్ ఘటనపై చర్చ

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ర్యాగింగ్ వ్యతిరేక జిల్లా స్థాయి కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన సమావేశమై ఇటీవల ప్రభుత్వ వైద్య కళాశాలలో సంభవించిన ర్యాగింగ్ సంఘటనలపై చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ జె.సత్యనారాయణ, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు ప్రిన్సిపల్ ఆర్ రాధాకృష్ణ, సామాజిక కార్యకర్త సురేస్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటింటెంట్ డాక్టర్ అరుణకుమారి, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, హాజరయ్యారు.



# స్పష్టమైన లక్ష్యంతోనే బలమైన భవిష్యత్తు

**చిన్న వయసులోనే క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

చదువే ధ్యేయంగా బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, చిన్న వయసులోనే క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలన్నారు. రోజుకు నిర్దిష్ట సమయం చదువుకు కేటాయించాలని, సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ ఇన్స్టాగ్రామ్ ల వినియోగాన్ని పరిమితం చేయాలని, పుస్తక పఠనం ద్వారా నైపుణ్యాభివృద్ధి ఉన్నత లక్ష్యాలు నిర్ణయించి వాటిని సాధించే దిశగా ప్రతిరోజు కృషి చేయాలన్నారు. ఆడపిల్లలు మగ పిల్లల కంటే తక్కువ కాదని, భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని అన్నారు. చదువుకుంటే డాక్టర్లు, కలెక్టర్లుగా, తయారు కావచ్చని, మనసులో ఏది బలంగా అనుకుంటే ఆ విధంగా తయారవ్వవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి. సిడబ్ల్యుసి చైర్మన్ చింత కృష్ణ, చైల్డ్ వెల్ఫేర్ సంస్థ నాగ సేన రెడ్డి, డిసిపిఓ గణేష్, సరిత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955